ANDHRA JYOTI, VIJAYAWADA Regd No HVJ 33

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 117

విజయవాడ, అక్టోబరు 29, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

INFORMATION CENTRE ANDHRA PRADESH MUSHEERABAD

123489

మీకో అమూల్యకానుక

అనేక మహత్కార్యాలు చేసి, అద్భుతాలు చూపించి, మానవాళి నిరంతర జ్యోతి అయిన ఒక మహనీయుని కమనీయగాథ ఆయన మహోత్కృష్ట ప్రవచనాలు తెలిగి, అందమైన, ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖచిత్రంతో ముచ్చటగా ముద్రించబడిన ఒక అమూల్య మైన పుస్తకం మీద పూర్తిగా ఉచితంగా, సొంతంగా కావాలను కుంటే మీ చిరునామా మాకు తెల్పండి పోస్టు ఖర్చు లేకుండ, ఆ చక్కని కానుకను పొందండి

ఫార్ కార్నర్స్, పోస్ట్ బాక్స్ 315, విజయవాడ-2.
FAR CORNERS

విజయసాహితి [సినీపజిల్ నెం. 1]

మండపేట, తూ॥ గో॥ జిల్లా
కీ సొల్యూషన్ వరుస క్రమము

1 కన్నెమనసులు 2 పాలమనసులు, 3. లేతమనసులు, 4. నిండు మనసులు, 5 తేనెమనసులు 6 బండరాముడు, 7. రిక్షారాముడు, 8 అగ్గిరాముడు 9 ఖలేరాముడు, 10 టాక్సీరాముడు

పజిల్ నెం-2లో పాలొని 40,000 రు. గెలుపొందండి.

వివరములకు 7-11-75 జ్యోతి చిత్రి చూడండి, లేదా స్వంత అడ్రసుగల కవరుతో మాకు వాయండి.

నవంబర్ 7వ తేదీనుంచి రాష్ట్రం అంతటికీ ఒకే ఆహారమండలం ఏర్పాటు

లెవీ చెల్లించని రైతులపై కేసుల ఉపసంహరణకు కూడా నిర్ణయం

ముఖ్యమంత్రి ప్రకటన: రంగుపోయిన ధాన్యం విషయంలో లోగడ రాయితీల కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— రాష్ట్రంలో బహుళసంఖ్యలో ఉన్న ఆహార మండలాలన్నింటిని ధాన్యం విక్రయం రవాణాలకు సంబంధించినంతవరకు రద్దు చేసి నవంబరు 7వ తేదీ నుంచి మొత్తం రాష్ట్రం అంతటికీ ఒకే ఆహార మండలంగా ఏర్పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ విలేకరులకు ప్రకటించి ప్రస్తుతం రాష్ట్రంలోఉన్న చెక్‌పోస్టులన్నింటిని రద్దుచేయడం జరుగుతుందని ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణాను నిరోధించే నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు, మన రాష్ట్రానికిగల సరిహద్దు ప్రాంతాలలో ఉన్న చెక్‌పోస్టులను ఎత్తివేయడం జరుగుతుందని అన్నారు.

లెవీ ధాన్యం ఇవ్వనందుకు రైతులపై ప్రారంభించిన ప్రాసిక్యూషన్ చర్యలన్నింటిని ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఖుదరు ధరలకు రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి ఈ మద్దతు ధర పూచిగా అందించేటట్టు చేయడానికి మరి కొన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తైకొంటున్నదని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు

కొనుగోలు కేంద్రాలు

ఇంతవరకు 200 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కలెక్టర్లకు అధికారం ఇవ్వడం జరిగిందని కూడా ముఖ్యమంత్రి అన్నారు. రైతులు ఎంత ధాన్యాన్ని అమ్మచూపినా కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఈ విధంగా ఇచ్చినదాన్ని లెవీ ధాన్యంగా ఎరిగణించడం జరుగుతుందని ఆయన అన్నారు

భారీవర్షాలవల్ల రంగుపోయిన ధాన్యం కొనుగోలు విషయంలో రాయిక్కాలంలో ఇచ్చిన సౌలభ్యాన్నే ఖరీఫ్ ధాన్యానికి కూడా వర్తింపచేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

మిల్లరులు మిత్రులు

ఈ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం మిల్లరులకు ఎదికోట్ల రూపాయల మేరకు బుణాలను సమకూర్చడానికి పుడ్ కార్పొరేషన్ నిర్ణయించిందని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు

రాష్ట్రంలో ప్రస్తుతం ఆహార ధాన్యాల రవాణాకు సంబంధించినంత వరకు ఆరు మండలాలు ఉన్నాయి అని ఇవి 1 విశాల శ్రీకాకుళంజిల్లాలు 2 తూర్పు ఎగ్జిమ గోదావరి జిల్లాలు 3 గుంటూరు కృష్ణా జిల్లాలు 4 నెల్లూరు, ప్రకాశం జిల్లాలు 5 నాలుగు రాయలసీమ జిల్లాలు 6 హైదరాబాద్ నగరంతోసహా తొమ్మిది తెలంగాణా జిల్లాలు

విజయవాడలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో. నవంబర్ 7వ తేదీన జరుగనున్న ప్రజా ప్రదర్శనపై ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

'ప్రజాస్వామ్యం పరిరక్షణలో అధికార, ప్రతిపక్షాల బాధ్యత సమానం'

కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ప్రసంగిస్తూ ప్రధాని ఇందిర అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28— ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత కేవలం అధికారపక్షానికి మాత్రమే పరిమితమైనది కాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడి ఉద్ఘాటించారు

ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత కేవలం అధికారపక్షానికే పరిమితం కాదని ప్రతిపక్షాలైన, ప్రజలందరైనా కూడా ఆ బాధ్యత సమానంగా ఉన్నదని ఆమె అన్నారు

విదేశాల నిస్పృహంకు లోనైన రాజకీయపక్షాలు, అధికారం చేజిక్కించుకోవడానికై రాజ్యాంగ విరుద్ధమైన, లేక రాజ్యాంగేతరమైన పద్ధతులను ఉపయోగించడానికి పూనుకొన్నప్పుడు" వాటిని రాజ్యాంగ పద్ధతిలో ఉర్యల ద్వారా ఎదుర్కొనవలసి రావడం ఎంతో భారమైన బాధాకరమైన కర్తవ్యం అవుతుంది" అని ఆమె వివరించారు.

కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ గత ఐదు జనరల్ ఎన్నికలలోను, తీవ్ర ధోరణికల మితవాద, అతివాద అభివృద్ధి నిరోధకుల, తీవ్ర విప్లవ వాదుల పిలుపులను తోసిపుచ్చి "సోషలిస్టు పురోగతికి ప్రజాస్వామిక మధ్యేమార్గంఎట్లతమ సముజ్జ్వలతను భారత ప్రజలు వ్యక్తం చేశారని" శ్రీమతి గాంధి అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగించడానికి లేచి నిలచినప్పుడు, ఆమె ప్రసంగం మగిచినప్పుడు 311 దేశాల ప్రతినిధులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

స్నేహం ప్రాతిపదికపై విభిన్నదేశాల స్వప్నంద సంఘంగా మారిన కామన్‌వెల్త్‌ను తీర్చిదిద్దడంలో భారతదేశం పాత్రను వివరిస్తూ, "ఒకరి అభిప్రాయాలను అవగాహనను మరొకరికి తెలుపుకోవడానికి ఉపయోగకరమైన వేదికగా అది రుజువైనదని ఆమె అన్నారు.

స్వాతంత్ర్యప్రాప్తి అనంతర కాలంలో

(మిగతా 8వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డులు

జ్ఞానానందకవి, ముళ్ళపూడి, సుదర్శనం, మారుతీరావుల గ్రంథాలు లభ్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 1975 సంవత్సరానికి ఉత్తమ రచనలకు బహుమతులను నేడు ప్రకటించింది

కథానికా వ్రక్రియకు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ రచించిన 'పీతాకళ్యాణం' కథల సంపుటికి బహుమతి లభించింది.

ఉత్తమ పద్యకావ్యంగా కళాప్రపూర్ణ డాక్టరు ఎస్. టి జ్ఞానానంద కవి వ్రాసిన "అమ్రపాలి"ని ఎన్నుకున్నట్టు అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు తెలియజేశారు

సాహిత్య విమర్శన వ్రక్రియ క్రింద శ్రీ ఆర్ ఎస్. సుదర్శనం వ్రాసిన 'సమాజము—సాహిత్యము', ఇటి కా వ్రక్రియ క్రింద శ్రీ గొల్లపూడి మారుతి రావు వ్రాసిన "కథ" నవలకు అకాడమీ బహుమతులు లభించాయి.

ఆధునిక సాహిత్యాన్ని ప్రోత్సహించే వివిధ వ్రక్రియలకు [illegible] ఉత్తమ గ్రంథాలకు ఒక్కొక్కదానికి వెయ్యినూట పదహార్లు చొప్పున నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని శ్రీ రామానుజరావు ప్రకటించారు.

"పన్నాల ధరలు తగ్గించకపోతే ప్రభుత్వం చర్య తీసికొనడం అనివార్యం"

మిల్లు యజమానులకు కేంద్ర మంత్రి ఛటోపాధ్యాయ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే ముఖ్య ఛమ్తువుల ధరలలో తగ్గుదలకు అనుగుణంగా వస్త్రాల ధరలను మిల్లుల యజమానులు స్వచ్ఛందంగా తగ్గించకపోతే ప్రభుత్వం తగు చర్య తీసికొనవలసి రాగలదని నేడు కేంద్ర వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి పి చటోపాధ్యాయ హెచ్చరించారు

ఉత్తర భారత వస్త్ర పారిశ్రామికుల సంఘం ఏడకొండవ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, 1974 జనవరినుంచి ప్రతి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినవని, 1974 సెప్టెంబరుకు, 1975 ఆగస్టుకు మధ్య ప్రతి బోకుధరలు 34.7 శాతం వరకు పడిపోయాయని అదే కాలంలో వస్త్రాల ధరలు కూడా తగ్గుముఖం పట్టాయని కాని, ప్రతి ధరలలో తగ్గుదలకు తగినట్టుగా వస్త్రాల ధరలు తగ్గలేదని మంత్రి ప్రొఫెసర్ చటోపాధ్యాయ వివరించారు

ఈ పరిస్థితుల కారణంగా వస్త్రాల విల్వలు పేరుకుపోయాయని, మిల్లులనుంచి వస్త్రాల రవాణా మందకొడిగా సాగిందని ఆయన చెప్పారు

ఇందుకు మిల్లు యజమానులు ప్రధానంగాబాధ్యులనీ ఆయన నిర్ధారించారు

గిరాకీ హెచ్చుగా వున్నప్పుడు మిల్లు యజమానులు మార్కెట్ ధోరణులనుబట్టి ధరలను పెంచి, విశేషమైన లాభాలను ఆర్జించారని, గిరాకీ తక్కువగా వున్నప్పుడు నష్టాలు కొంతవరకు వచ్చినప్పటికీ వారు ధరలను తగ్గించడం తప్పలేదని ప్రొఫెసర్ చటోపాధ్యాయ పేర్కొన్నారు

కొన్ని రకాల వస్త్రాల ధరలు బాగా తగించవలసి వచ్చిందని, ఆర్థిక సాధ్యపడలేని కొన్ని మిల్లులు ఇది ఇబ్బందులను కలుగచేసిన విషయం నిజమేనని అయితే, పత్తిపరిశ్రమను మొత్తంగా తీసికొన్న ఎడల్లో ముఖ్యమైన మూడివస్తువుగా వున్న ప్రతి ధరలలో తగ్గుదలకు తగినట్టుగా వస్త్రాలధరలు మారలేదనడం నిర్వివాదాంశమని కేంద్ర మంత్రి ప్రకటించారు.

ఎలు యజమానులు తమ స్వప్రయోజనాలను దృష్టిలో పెంచుకొని, వస్త్రాలకు గల గిరాకీనుబట్టి పునః ఎరిశీలన జరపవలసిన పరిస్థితులను సృష్టించబోరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

వస్త్రాల పారిశ్రామికులు స్వచ్ఛందంగా ఇందుకు తగినట్టు ప్రవర్తించకపోతే, ముఖ్యమైన ఉపకరణాల ధరలలో మార్పులకు అనుగుణంగా వస్త్రాల ధరలు కూడా తగ్గేటట్టు చూడవలసి ప్రభుత్వం తగు చర్య తీసికొనవలసి రాగలదని ఆయన హెచ్చరించారు.

నూలు ఉత్పత్తిలో హెచ్చుదల వున్నప్పటికీ వస్త్రాల ఉత్పత్తి తగ్గడం పట్ల ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్లు మంత్రి తెలియజేశారు. అన్నిరాష్ట్రాలలోను నూలు మిల్లుల సంఖ్యను పెంచడానికి పెక్కు లైసెన్సులను మంజూరు చేయడానికి ప్రభుత్వం తీసికొన్న చర్యలను ఆయన వివరించారు.

కడచిన నాల్గు నెలలో 71 లక్షల కదుళ్ళను, 20 వేల మగ్గాలను మంజూరు చేశామని అలాగే ఎర్రకోట కొఆపరేటివ్, ప్రయివేట్ రంగాలలో [illegible] అమలు అరికినిసారగా [illegible] పోయిన నాలుగేళ్ళలో అయిదు లక్షల కదుళ్ళు మాత్రమే నెలకొల్పారని కొత్తగా ఏర్పాటుచేసిన మగ్గాల సంఖ్య కూడా చాల తక్కువగా వున్నదనీ కేంద్ర మంత్రి తెలియజేశారు.

ప్రారంభంలో శ్రీ మాలవీయ వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న పెక్కు ఇబ్బందుల గురించి వివరించారు

పాలకు ఎనభై, తొంభై కోట్ల రూపాయలు రాబడి కోల్పోయి, మిల్లులు ఉత్పత్తి చేస్తున్న కంట్రోల్ వస్త్రాలపై ఎన్ను ఎదించడం సమంజసం కాగలదా అని ఆయన ఎత్తిచూపారు

కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి చేసిన ప్రసంగం

8వ పేజీలో

ఇడి అమీన్‌కు ఇందిర సందేశం

లండన్, అక్టోబరు 28— నిన్న కంపాలాలో వున్న ఇద్దరు పత్రికలతో పాటిన భారత ప్రతినిధివర్గం ఉగాండా ప్రెసిడెంటు ఇడి అమీన్‌ను కలుసుకొని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నుంచి ప్రత్యేకసందేశాన్ని అందజేసినట్టు ఉగాండా రేడియో ప్రకటించింది

భారత జాతీయుల ఆస్తులకు నష్టపరిహారం గురించి ఉగాండా ప్రభుత్వంలో చర్చించడానికి ఈ ప్రతినిధివర్గం కంపాలా వచ్చినట్టు రేడియో తెలియజేసింది ఉగాండాలోని 1,555 భారతీయులకు నష్టం కలిగినట్టు ఈ ప్రతినిధివర్గం వివరించింది

"స్త్రీలను మేల్కొల్పగల సాహిత్యం ఆవశ్యకత"

—శ్రీమతి సరోజినీ మహిషి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28—నానాటికి క్షయకర రూపం దాలుస్తున్న వరకట్నం దురాచారాన్ని సమూలంగా రూపుమాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు చాలాడిని వ్యక్తులకు తాయిలు కూడా మంజూరుచేయని ఎద్దతి లో నిర్వహించే కార్యక్రమాలు తీసుకురావలసిన అవసరం ఎంతో వున్నదని కేంద్ర ప్రభుత్వం న్యాయ, కంపెనీ వ్యవహారాల శాఖలో మంత్రిజీ డాక్టరు సరోజినీ మహిషి అభిప్రాయపడ్డారు

ఇలాంటి నిర్మాణాత్మక దృక్పథంతో సంప్రదాయ విశ్వాసాల చరసుంచి బయట ఎదేలాగా స్త్రీలోకాన్ని మేల్కొలిపే విశిష్ట సాహిత్యాన్ని సృష్టించవలసిందిగా ఆంధ్రదేశ ఆంధ్ర రచయితలకు డాక్టర్ మహిషి ఉద్బోధ చేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని సాహిత్య అకాడెమి నిర్వహించిన 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యం—మహిళలు" అనే అంశంపై రెండురోజుల గోష్ఠి కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర మంత్రిజీ ఈ సూచన చేశారు

ఆంధ్ర సారస్వత పరిషత్తులో గత సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీమతి ఆవుల జయప్రదాదేవి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా, ఈ సంవత్సరానికి ఉత్తమ రచయిత్రిగా ఎన్నికయిన శ్రీ పుట్టపర్తి కనకమ్మకు సన్మానం చేశారు.

కడచిన సంవత్సరం విజయవాడలో జరిగిన రచయిత్రుల సభల విశేష సంచికను డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరించారు.

ఈ నేడుకలలో డాక్టరు సరోజిని మహిషి ఎంతో ఉద్వేగంతో ప్రసంగిస్తూ, వేద కాలంనుంచి సమాజంలో స్త్రీకిగల స్థానాన్ని ఉదాహరణలతో పేర్కొంటూ, సుదీర్ఘంగా వివరించారు. అన్నిరంగాలలోను స్త్రీ నాటినుంచి నేటివరకు ఎన్నో కట్టుబాట్లకు లోనయిందని ఆమె అన్నారు.

మతం, సంప్రదాయం, ఆచార వ్యవహారాల పేరిట ఎగువ పుట్టుపలే స్త్రీ స్వాతంత్ర్యానికి భంగకలిగించారని ఆమె వివరించారు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలోని స్త్రీలను చూస్తుంటే వచ్చే 25 సంవత్సరాలలో బృహత్తరమైన అభివృద్ధి వారు సాధించగలరన్న నమ్మకం తనకు ఏర్పడుతున్నదన్నారు.

మూడాచారాలకు, ఛాందసత్వానికి స్వస్తిచెప్పవలసిందిగా మహిళలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి అవుల జయప్రదాదేవి ప్రసంగిస్తూ ఆంధ్రదేశంలో స్త్రీకి ఈమార్గం గుర్తింపు రావడానికి ఎనలేని సేవచేసిన కట్టమూరి వీరేశలింగం, పంతులు, గిడుగు రామమూర్తి, గుడివాటి వెంకటరావు ప్రభృతులకు తోడుదులర్పించారు

ప్రస్తుతం స్త్రీని విశేషంగా ఎరిశీలించి, అన్ని ప్రక్రియలలో రచనలు చేయవలసిందిగా ఆమె రచయిత్రులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ తన సహజ ధోరణిలో ప్రసంగిస్తూ తనకు కీర్తి కాంక్ష లేదని, తన భర్త పీడలోనే తన సాహితీ రచన సాగిందని, ఆయన కీర్తి తన కీర్తిగా భావించుకుంటానని అన్నారు ఆయన లే. ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుని పాత భావాలకు మంగళహారతిపాడి, ఇకముందు, నూతన భావాలతో రచనలు సాగిస్తానని ఆమె హర్షధ్వానాల మధ్య ప్రకటించారు

శ్రీమతి నాయని కృష్ణకుమారి ఉత్తమ రచయిత్రి శ్రీమతి కనకమ్మ సాహితీ వైభవాన్ని వివరించి, ఆమెనుప్రశంసించారు

తొలుత శ్రీమతి శారదాశ్రీనివాసన్ శ్రీమతి వాకాల సావిత్రి అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రార్థనచేశారు

ఎమ్మెల్ రచయిత్రి కుమారి వాసిరెడ్డి సీతాదేవి వందనసమర్పణ చేశారు

నవంబర్ ఒకటవ తేదీన శ్రీ రఘురామయ్య హైదరాబాద్ రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 28— కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నవంబర్ ఒకటవ తేదీన ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు వస్తారు అరోజు ఇక్కడ ఉండి మరునాడు ఢిల్లీ వెడతారు

శ్రీ రఘురామయ్య లేక్ వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు

విదేశాలలో వర్తమానంపై శ్రీ చవాన్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— అమ్మిస్తాన్ ఇరాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 18 రోజులపాటు వ్యవటించే నిమిత్తం విదేశాంగ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడిక్కడి నుంచి బయలుదేరి వెళ్ళారు

స్కూళ్ళలో విద్యార్థుల కనీస హాజరు పరిమితి తగ్గింపు

—రాష్ట్ర విద్యా శాఖ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28—1974-75 సంవత్సరానికి సెకండరీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల కనీస హాజరు 75 శాతంగా స్కూలు అసెంబ్లీస్ వివరాలను సడలిస్తూ విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఆరోగ్య కారణాలపై పది శాతం వరకు గైరుహాజరు కావడాన్ని అనుమతించే అధికారం ఈ ఉత్తర్వులవల్ల హెడ్ మాష్టర్లకు లభిస్తుంది.

అలాగే మాధ్యమిక ప్రాథమికపై 5నుంచి40 శాతంవరకు గైరుహాజరు కావడాన్ని అనుమతించే అధికారం జిల్లా విద్యాశాఖాధికారికి వుంటుంది.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారం ప్రాథమిక పాఠశాలలలో 80 శాతం, సెకండరీ స్కూలులో 90 శాతం కనీస హాజరు వుండితీరాలి.

ప్రవంత తెలుగు మహాసభలను పురస్కరించుకుని విద్యార్థుల తలిదండ్రుల నుంచి అందిన విజ్ఞప్తుల పరిశీలనా జారీ చేసిన ఈ మినహాయింపు సౌకర్యం ఈ ఏటికి మాత్రమే వర్తిస్తుంది.

పంచాయతీరాజ్ సంస్థలస్కూల్స్‌లో ఖాళీల భర్తీకి తాత్కాలిక టీచర్లకు ప్రాధాన్యం

—ఉత్తర్వులు జారీచేసినట్టు విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— పంచాయతీరాజ్ సంస్థల అధీనంలో వున్న పాఠశాలలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడానికి తాత్కాలిక ఉపాధ్యాయులను అయిదు లక్షల ఉద్యోగాల ఎధకం క్రింద చేరిన వారికి ప్రాధాన్యత యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది

ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసినట్టు ఎడ్యాకాశ మంత్రి శ్రీ మందలి వెంకటకృష్ణారావు నేడు ఎత్తికా ప్రతినిధులకు తెలియజేశారు

ఇకముందు విరిని కొనవని, పూర్తిగా బయటవారిని, ఉపాధ్యాయులుగా ఎట్టి పరిస్థితులలోను నియామకం జరుగదని మంత్రి శ్రీ కృష్ణారావు అన్నారు.

నియామకానికి కావలసిన అభ్యర్థులను ఎన్నుకోవడంలో ప్రతి వంద ఖాళీలకు 125 మంది పేర్లున్న పానల్‌ను గుర్తించి, అందులోనుంచే చేర్చుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు.

ఉపాధ్యాయ పదవులకు నూతనంగా అభ్యర్థులను ఎన్నుకొనడానికి జిల్లా సెలెక్షన్ కమిటీ వారు, పంచాయతీ సమితులు తాత్కాలికంగా నియమించిన ఉపాధ్యాయులఇంటర్వ్యూలో ప్రాధాన్యత ఇచ్చి వారు లేనప్పుడు మాత్రమేపూర్తిగాబయటి వారికి అవకాశం యివ్వడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

ఈ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా నియామకాలు జరిగితే, వాటిని రద్దుచేసే అవకాశం ప్రభుత్వానికి వుంటుందని కూడా మంత్రి తెలిపారు.

నవంబరు నెలాఖరులోగా కమిటీల ఏర్పాటు

50 ఏళ్ళకు పైబడినవారిని లేదా 25 సంవత్సరాలు సర్వీసు పూర్తి అయిన వారిని, అవసరమైతే ఎదులైన ఉపాధ్యాయులను తొలగించే కార్యక్రమంలో జిల్లా ఎరియర్ పంచాయతీ సమితి స్థాయిలో కమిటీల నియామకం జరుగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందని నవంబరు నెలాఖరులోగా కమిటీలు తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని కూడా మంత్రి తెలియజేశారు

జిల్లాపరిషత్ పాఠశాలల కొరకు జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ ఏర్పడుతుంది జిల్లాపరిషత్ కార్యదర్శి కన్వీనరుగాను జిల్లా విద్యాశాఖ కారి సభ్యులుగా వుంటారు. అదే విధంగా, మిగతా పాఠశాలల కొరకు, పంచాయతీ సమితి స్థాయి కమిటీలలో జిల్లా రెవిన్యూ అధికారి అధ్యక్షులుగా వుంటారు. డి.డి.ఓ కన్వీనర్‌గాను, పాఠశాల హెడ్ ఇన్‌స్పెక్టరు సభ్యులుగా వుంటారని తెలియజేశారు

135 మంది తొలగింపు

విద్యాశాఖలో గత నెల రోజులుగా జరుగుతున్న తొలగింపు కార్యక్రమంలో ఇంతవరకు 135 మందిని తొలగించడం జరిగింది. వారిలో 120 మంది ఉపాధ్యాయులు వున్నారని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంకా సాగుతుందని అన్నారు.

నవంబరు 14వ తేదీన బాలల అకాడమీ ప్రారంభం

నవంబరు 14వ బాలల దినోత్సవం నాడు బాలల అకాడమీ ప్రారంభోత్సవం జరుగుతుందని కూడా మంత్రి తెలియజేశారు. డిసెంబరు మొదటి వారంలో ఉరుదు అకాడమీ ఏర్పాటు అవుతుందని అన్నారు.

కళాశాలల భవనాల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల రూపాయలు విడుదల చేసింది. గత అయిదారు సంవత్సరాలుగా భవనాల నిర్మాణానికి ప్రభుత్వం వద్ద నిలవవుండిన 44 లక్షల నుంచి ఈ మొత్తాన్ని విడుదల జేయడం జరిగిందని కూడా మంత్రి తెలియజేశారు

వాతావరణం

హైదరాబాద్, అక్టోబరు 28— మొన్న మద్రాసు సమీపంలో ఏర్పడిన వాయు గుండం క్రమంగా బలహీనపడి నిన్న సాయంత్రానికి ఉత్తర కర్నాటక ప్రాంతంలో కేంద్రీకృతమైనది. దాని ఫలితంగా కడచిన 24 గంటలలోను ఉత్తర కోస్తా ఆంధ్రలో భారీ వర్షాలు కురిశాయి. దక్షిణ ఆంధ్ర, రాయలసీమ, ప్రాంతాలలో కూడా అక్కడక్కడ భారీ వర్షాలు స్థాయి ఒక మాదిరి వర్షాలు కురిశాయి రానున్న 24 గంటలలోను రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలోను, మహబూబ్‌నగర్, హైదరాబాద్, మెదక్ జిల్లాలలో ఒకమాదిరి వర్షం కురియవచ్చని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

కడచిన 24 గంటలలో అంటనగరాలలో 11.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

శాంతి మండలంగా హిందూ మహాసముద్రం

రష్యా, అమెరికాలు ఒక ఒప్పందానికి రావాలని కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లి అక్టోబరు 28— హిందూ మహాసముద్ర ప్రాంతం నుంచి అగ్రరాజ్యాలు దూరంగా వుండాలని నేడిక్కడి ప్రారంభం అయిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలలో పెక్కు మంది ప్రతినిధులు గట్టిగా కోరారు

హిందూమహాసముద్ర ప్రాంతంలో సైనిక స్థావరాలు నెలకొల్పడంవల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తత ప్రబలగలదని వారు ఆందోళన వ్యక్తం చేశారు

ఈ అంశంపై చర్చను ప్రారంభిస్తూ భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కె రఘురామయ్య అమెరికా, సోవియెట్ యూనియన్‌లు కలసికట్టుగా, ఈ ప్రాంతం శాంతిమండలంగా వుండిపోయేటట్టు చూడవలసిన ఒక అంగీకారానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రాంతంలో ఏ దేశమైనా స్థావరాలను ఏర్పరచుకొనడానికి భారత దేశం పూర్తిగా వ్యతిరేకిస్తుందని శ్రీ రఘురామయ్య స్పష్టం చేశారు.

హిందూమహాసముద్ర తీరంలోని దేశాలు గతంలో చాలా నష్టపోయాయని, అక్కడి అగ్రరాజ్యాలు సైనిక స్థావరం నెలకొల్పడంవల్ల ఏర్పడే ప్రమాదాన్ని అవి గుర్తించాలని ఆయన కోరారు.

అమెరికా సైనిక స్థావరాన్నే కాక, ఏ దేశం అయినా సరే సైనిక స్థావరం ఏర్పాటు చేసుకొనడాన్ని భారత దేశం వ్యతిరేకిస్తుందని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

డీగో గార్షియాలో సైనిక స్థావరం ఏర్పాటు, అణ్వాయుధాలను చేరవేస్తూ విమాన వాహక నౌకలు తిరుగాడడం ఆ ప్రాంతం దేశాలకు గొప్ప ఆందోళన కల్గించే విషయమని ఆయన అన్నారు.

1975 అక్టోబర్ 29 బుధవారం	1975 అక్టోబర్ 30 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ మాసము మా॥ 12-56 ఆశ్లేష మా॥ 1-25 వర్జ్యం: రా॥ 12-33 నుంచి 2-02 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ మా॥ దశమి. తా॥ 10-29 మఘ తా॥ 11-41 వర్జ్యం: రా॥ 6-56 నుంచి 8-26 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

వైజ్ఞానిక పరిశోధనలు

శాస్త్ర పరిశోధనలు ఎలా వుండాలి? ప్రజల తక్షణ ప్రయోజనాలకు వినియోగపడగల విధంగానా? లేక దీర్ఘకాలిక దృష్ట్యా మానవ సమాజ పురోగతికి తోడ్పడగల విధంగానా?

మొన్న న్యూఢిల్లీలో భట్నాగర్ స్మారక బహుమతుల ప్రదాన సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి చేసిన ఒక సూచన ఈ ప్రశ్నకు కారణ మౌతున్నది. మన శాస్త్రజ్ఞులలో కొందరు కేవలం ప్రతిష్ఠాకరమైన శాస్త్రీయ సమస్యలపైన, ముఖ్యంగా విదేశాల వారు ప్రతిపాదించే వైజ్ఞానిక కార్యక్రమాలపైన తమ శక్తి యుక్తులను కేంద్రీకరిస్తున్నారని ఆమె విమర్శించారు. అలా కాకుండా, వారి పరిశోధనలు మన ప్రజల తక్షణావసరాలను తీర్చగల విధంగా వుండేటట్టు మన జాతీయ వైజ్ఞానిక విధానాలను సవరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆమె చెప్పారు.

నిజమే. మన దేశంలో పరిస్థితులు వేరు, పాశ్చాత్య దేశాలలో పరిస్థితులు వేరు. మనది వెనుకబడిన దేశం. నూటికి నలభై మంది కటిక పేదరికంలో మ్రగ్గుతున్న దేశం. పాశ్చాత్య దేశాలలో శాస్త్రజ్ఞుల పరిశోధనా కార్యక్రమాలను మనం గ్రుడ్డిగా అనుసరించడం తగదు. మన పరిస్థితులకు, మన ప్రజల తక్షణావసరాలకు తగిన విధంగా వైజ్ఞానిక పరిశోధనా కార్యక్రమాలను నిర్ణయించుకుని, నిర్వహించవలసి వున్నమాట నిజమే.

[illegible] విషయం మన దేశంలోనే కాదు. అభివృద్ధిచెందిన పాశ్చాత్య దేశాలలో కూడా వున్నది. అమెరికా తన రోదసీ కార్యక్రమాలపై కొన్ని వందల కోట్ల డాలర్లను ఖర్చుచేస్తున్నది. రష్యా కూడా అంతే. ఈ రెండు దేశాలలోను, మరికొన్ని పాశ్చాత్య దేశాలలోను అణుశాస్త్రం, జీవశాస్త్రం మొదలైనవాటిలో, పరిశోధనలకు అపారంగా ధనవ్యయం జరుగుతున్నది. వీటివల్ల ప్రజల తక్షణ తక్షణ ప్రయోజనాలు సిద్ధించవు అందువల్ల, ముఖ్యంగా అమెరికా వంటి దేశాలలో కూడా ఈ పరిశోధనా కార్యక్రమాలపై అపార ధనవ్యయం వాంఛనీయం కాదని, ఆ ధనాన్ని తక్షణ ప్రయోజనాలకు వినియోగపడే కార్యక్రమాలకు వెచ్చించాలని, ప్రబలమైనదే, ఒక వాదం వున్నది. ఇదే విధంగా మన దేశంలో కూడా అణుశక్తి పరీక్ష, "ఆర్యభట" ప్రయోగం వంటివి జరిగినప్పుడు కొన్ని విమర్శలు వినవచ్చాయి.

కాని, ఈ విమర్శలు చాలావరకు సంకుచిత దృక్పథంతో కూడినవి. తక్షణ ప్రయోజనా లెంత ముఖ్యమో, దీర్ఘకాలిక ప్రయోజనాలు అంతే ముఖ్యం. ఒకదానిపై దృష్టిని కేంద్రీకరించి రెండవదాన్ని విస్మరించడం ప్రమాదకరం కూడా.

ప్రధాని శ్రీమతి గాంధి తానే పేర్కొన్నట్టు, ఒక్కొక్కసారి మౌలిక పరిశోధనల వల్ల తక్షణ ప్రయోజనాల సమస్య పరిష్కారం కావడం, తక్షణ ప్రయోజనాల నిమిత్తం జరిగే పరిశోధనలవల్ల మౌలిక సత్యాలను శాస్త్రజ్ఞులు కనుగొనడం జరుగుతుంది. రోదసీ ప్రయోగాలు జరగకపోతే, ఈనాడు కృతిమోపగ్రహాలను ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనికేషన్ల నిమిత్తం, కొత్త వనరుల అన్వేషణ నిమిత్తం ఉపయోగించగలగడం సాధ్యమయ్యేది కాదు. ఐన్‌స్టయిన్ "ఇ=ఎమ్‌సి స్క్వేర్డ్" అనే సూత్రాన్ని కనుగొని వుండకపోతే ఈనాడు విద్యుదుత్పత్తి నుంచి మరెన్నో ప్రయోజనాలవరకు వినియోగపడుతున్న అణుశాస్త్రం అభివృద్ధి అయి వుండేది కాదు. ఇదే విధంగా ఈనాడు మన నిత్యజీవితానికి ముఖ్యావసరమైన విద్యుత్శక్తి ఎందరో శాస్త్రవేత్తల మౌలిక పరిశోధనల వలనే సాధ్యమైంది. వైద్యశాస్త్రపు నేటి పురోగతికి కారణం కూడా ఇటి మౌలిక పరిశోధనలే.

వీటిని అలక్ష్యం చేయడం జరిగితే, మనం అభివృద్ధి చెందిన దేశాల కంటె మరింత వెనుకబడిపోక తప్పదు. ఈ దృష్టితోనే మనం అణుశక్తి పరీక్ష జరిపినా, 'ఆర్యభట' ప్రయోగం జరిపినా; అయితే, ప్రధాని తన విమర్శలో పేర్కొన్నట్టు మన శాస్త్రజ్ఞులు మన దేశానికికాక, ఇతర దేశాల శాస్త్రజ్ఞులను ఉపయోగపడే పరిశోధనలలో నిమగ్నులై తుంటే, దాన్ని నిరుత్సాహపరచవలసిందే.

ఇదే సమయంలో మన తక్షణ సమస్యల పరిష్కారానికి తోడ్పడగల ఎరిశోధనలను మరింత సుమ్మరంగా జరపడం కూడా అవసరం. ప్రధాని పేర్కొన్నట్టు కుటుంబ నియంత్రణకు సులభమైన, నిరపాయకరమైన సాధనాలను మన శాస్త్రవేత్తలు అన్వేషించాలి. వాతావరణ కాలుష్యం నివారణకు మార్గాలను, పెట్రోల్‌కు ప్రత్యామ్నాయమైన ఇంధనాలను కనుగొనాలి. వ్యవసాయోత్పత్తిని పెంచగల కొత్త వత్తాలను సృష్టించాలి. తమ పరిశోధనా ఫలితాలు ప్రజల సుఖమయజీవితానికి తోడ్పడగల మార్గాలను కనిపెట్టాలి.

కాని, ఇందుకు కూడా ఆయా శాస్త్రాలలో మౌలిక పరిశోధనలు ఏదోవిధంగా, ఇప్పుడు కాకపోతే ఎన్నటికైనా, తోడ్పడుతూనే వుంటాయి. మౌలిక పరిశోధనలను నిరుత్సాహపరచడం వల్ల మానవ మేధ వికాసం ఆగిపోగల ప్రమాదం కూడా వున్నది.

సంగ్రహ వార్తలు

బొలీవియా విమాన ప్రమాదంలో 55 మంది దుర్మరణం

లాపాజ్, అక్టోబర్ 28—బొలీవియన్ వైమానిక దళానికి చెందిన ఒక విమానం నిన్న ఆండియన్ ఎర్రటి శిఖరంపైన కూలిపోయింది. ప్రెసిడెంట్ హ్యూగో బాంజార్ సూరెజ్ బంధువులు ఇద్దరితోసహా కనీసం 55 మంది దుర్మరణం చెందినట్టు ప్రభుత్వం ఎకటించింది.

ఇండియన్ ఎఫెయిర్స్ బ్యూరో వద్ద ప్రేలుడు

వాషింగ్టన్, అక్టోబరు 28— అమెరికా విదేశాంగశాఖ వద్ద జరిగినట్టుగానే ఇండియన్ ఎఫెయిర్స్ బ్యూరోవద్ద కూడా బాంబు ప్రేలుడు సంభవించినట్టు నిన్న ఇక్కడ కనుగొన్నారు. ఈ ప్రేలుళ్ళలో కిటికీలు మాత్రం కదిలాయి తప్ప ఎవరు గాయపడలేదని అధికారులు తెలియజేశారు.

జపనీస్ పర్వతారోహక బృందం అద్భుత చర్య

టోక్యో, అక్టోబరు 28—జపనీస్ కామోషికా పర్వతారోహణ బృందం 7 661 మీటర్ల ఎత్తైన ధవళగిరి-4ను అధిరోహించడంలో అపూర్వ సాహసాన్ని ప్రదర్శించింది. "మారణ శిఖరం"గా పేరొందిన ఈ పర్వతం మీదట ఎదిమంది సభ్యులను తీసికొని వెళ్ళడంలో ఈ జట్టు కృతకృత్యమైంది.

జకర్తా, అక్టోబరు 28— కీలకమైన పోర్చుగీస్ టిమర్ ఎన్క్లేవ్ మలేషియాపై అధిపత్యాన్ని కాపాడుకొనడానికి జరిగిన ఘోర సమరంలో ఇండోనీసియన్ అనుకూల సేనలు వామపక్షానికి చెందిన ఫ్రెటిలిన్ సైనికులు ఎదిమందిని నిహతులను కావించినట్టు నిన్న జకర్తా సైనిక ఎలిక వెల్లడించింది.

"తెలుగువాడి తెలివితేటలను జెజె తలుగువాడు చేసినట్లు వేరెవ్వరు చేయలేదు తెలుగువాడి నెదురువాడు లేడు నేడు"

ఇనిషత్రీ శ్రీ ప్రాసిన గీతాన్ని ఎస్తా వించి తెలుగువాళ్ళ నాటకాలను జెజె. మనవాళ్లు ఎవరితోనైనా సయ్ ఎయ్ తెలుగువాళ్ళు ఢిల్లీలో హెయ్ హెయ్ అనింపిదాం అ మెన్న ఒక ఎలలో ఆంధ్ర ప్రభుత్వ సమాచార శాఖాధికారి శ్రీ బ్రహ్మం రావు అభివర్ణించారు.

నిజంగానే ఆనాయంత్రం ఇక్కడ సన్నానంపొందిన హైదరాబాద్ నవతనగరి సాంస్కృతిక సంఘంవారు క్రితంరాత్రి "సత్యం వద-ధర్మం చర" ప్రదర్శించి వెలిపోయ అనిపించుకున్నారు. ప్రదర్శన తిలకించిన ప్రేక్షకుల శిరోరాలు పులకించాయి. బెంగాలీ ఎంగ్లీ గిజాతి ఎంజాలీ, తమిళ, మళయాళ తదితర జాతుల వాటకాలు ఢిల్లీలో అసంఖ్యాకంగా తిలకించిన తెలుగువాడు నాటక రంగంలో ప్రవేశం అనుచుని అభిమానం, వున్నవాడు మనవాడు మరొకరికి తీసిపోనివి గర్వపడాడు.

తెలుగు నృత్యనాటక సంగీతాలను తరచు ఇక్కడి జనవిధానించే దక్షిణ భారత నటీనట సమాజ్య అధ్వర్యంలో "సత్యంవద-ధర్మంచర" నాటక ప్రదర్శన జరిగింది.

సంప్రదాయ నాటక పద్ధతులకు భిన్నంగా నూతన పక్కీలో ప్రయోగాత్మకంగా శ్రీ ఇ సీతారామయ్య వ్రాసిన ఈ నాటకం హైదరాబాద్‌లో గతంలో ప్రదర్శించినప్పుడు ఎంతో ఆదరణ పొందింది.

బౌత్సాహకులైన ఈ నాటక బృందంవారు తమ నెలరోజుల ఉత్తర హిందూదేశ ఎర్యటనలో భాగంగా ఇక్కడికి వచ్చారు.

ఇప్పటివరకు వారు జాతానగర్, కలకత్తా వారణాసి, అలహాబాద్ ఎట్లణాలలో ప్రదర్శనలు ఇచ్చారు. వారణాసిలో అరగంట విరామంతో వరుసగా రెండు ప్రదర్శనలు ఇచ్చి, అక్కడి ఆంధ్ర, ఆంధ్రేతర ప్రేక్షకుల పేనోళ్ళ పొగడ్తలు అందుకున్నారు.

హైదరాబాద్ చేరడానికి ముందు బరోడా, అహమ్మదాబాద్ బొంబాయి నగరాలలోకూడా ప్రదర్శనలు ఇస్తమన్నారు.

17 సంవత్సరాలక్రితం ప్రారంభమైన పవన్‌నగర్ బృందం తన వ్యక్తిత్వాన్ని ఎంతో పెంపొందించుకొని, గతంలోకూడా రాష్ట్రంలో, రాష్ట్రేతర ఎలలలో ఎన్నో నాటక ప్రదర్శనలు నిర్వహించింది.

అకాడమీలు ప్రభుత్వం వ్యవస్థల నుంచి ఏ సహాయం లేకుండా ప్రభుత్వ తదితర కార్యాలయాలలో పని చేసే కళాకారులు వెలువెట్టి ఈ నర్యటనపై బయలుదేరడం విశేషం. ఢిల్లీలో వారికి వసతి సౌకర్యం ఆంధ్ర పనితా మండలివారు కల్పించారు.

సాంస్కృతిక సంఘం నాయకులు ప్రముఖ కళాకారులు శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణ, శ్రీ ఈరంకి సీతారామయ్య వి వి ఎస్ ఎస్ రాజు, ఎం కనకం, ఎం సీతారామయ్య, సి పి సి శర్మ ఎల్ సుబ్బారావు పి వి దేవరావు శ్రీ పి ఎస్ - మూర్తి సహా 16 మంది ఈ బృందంలో వున్నారు.

ఈ బృందానికి సన్మానం ఏర్పాటుచేసి పరస్పర అభిప్రాయాలు తెలుసుకొనే అవకాశం కల్పించిన దక్షిణ భారత నటీనట సమాజ్యం వారు ప్రత్యేకించి, సంఘ అధ్యక్షి, కార్యదర్శులు శ్రీ కృష్ణమూర్తి ఎలపుర మన్నెనలు పొందారు.

ఆంధ్రప్రదేశ్ అతిథి గృహం ఎదుట జయశ్రీపై జరిగిన ఎన్నికల సభకు ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పెషల్ కమిషనర్ శ్రీ శాస్త్రి. నాటక దర్శకులు శ్రీ యిం వి. రామారావు శ్రీ భాస్కర రావు, శ్రీ టి. రామచంద్రరావు ప్రసంగించారు. తొలుత నటీనట సమాజ్య అధ్యక్షులు స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

ఢిల్లీ సమాచార కేంద్రం, సమాజ్య ఎకెన్ సహకారంతో అందచేశారు.

ఇది ఒక అంశం.

తెలుగు సంస్కృతి

పోతే, ఢిల్లీ తెలుగు సంఘాలవారు తమ వీణా వాయిద్యంతో గంటసేపు ఇక్కడ ఇటీవల ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఢిల్లీ తెలుగువారిని వారిని అభిమానించే తెలుగేతరులను కూడా తెలుగు వాతావరణంలో ముంచెత్తి, జెజెలు అందుకొనే అర్హతను గాంధి ఢిల్లీలో తెలుగువాడు వున్నారని (హైదా) అనిపించారు.

దసరా సందర్భంలో — ఎండుగడ్డి ముందు ఎండుగా తడువాత తెలుగువాతావరణంలో ఇక్కడి ఎన్నో కార్యక్రమాలు జరగడంలో తెలుగువాడు ఎక్కడున్నా ఎవరికి తీసిపోనివిపించింది.

దక్షిణ ఢిల్లీ ఆంధ్రసంఘం ఢిల్లీ ఆంధ్ర విద్యార్థుల అధ్వర్యంలో లజపత్ భవన్‌లో జరిగిన అంత్ పోటీలలో సుమారు 800 మంది బాల బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమానికి మజీ రాష్ట్రపతి శ్రీ వి వి గిరి సుమారు శ్రీమతి సుభద్రారావు అధ్యక్షత వహించారు. మదనపాలు మోలంకర్ అడిటోరియంలో ముఖ్య అతిథి న్యాయమూర్తి శ్రీ తాతాచార్ ఎదుటలో గురదాడ కన్యాశుల్కం నాటక ప్రదర్శన జరిగింది. శ్రీమతి తాతాచార్ బహుమతులు ఎంచి చెప్పారు.

ఆంధ్ర విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ బి వెంకటప్పయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ సంప సంస్కరణలు నాడు గురజాడ వ్రాసిన 'కన్యాశుల్కం' ఎలా దోహదకారి అయినదీ వివరిస్తూ నేటి ఎరిస్థితులను, మన కర్తవ్యాన్నీ ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో భాగంగానే విశాఖపట్టణానికి చెందిన శ్రీమతి భానుమతి తమ వీణా వాయిద్యంతో గంటసేపు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. లమె స్వీయ ద్వారం వారి శిష్యురాలు

దక్షిణ ఢిల్లీ ఆంధ్ర సంఘం సాంస్కృతిక సంగీత కార్యక్రమాలనేకాక, తరచు కొత్త జాత తెలుగు సినిమాల ప్రదర్శనలు కూడా ఏర్పాటుచేసి తెలుగువారికి ఉత్సాహాన్ని ఢిల్లీవాతావరణంలో తెలుగు భాషను వాగాన్ని కలుగచేస్తున్నది సంఘానికి అధ్యక్షులు శ్రీ పి ఎస్ రత్నం, కార్యదర్శి శ్రీ పి ఎ దాస్—కార్యనిర్వాహకవర్గ సభ్యులు సమర్థవంతమైన నాయకత్వాన్ని, నిర్వాహకశక్తిని సమకూరుస్తున్నారు.

'కన్యాశుల్కం"లో జి కృష్ణారావు గిరీశం, డాక్టర్ రమేష్‌బాబు లుద్దావధానులు శ్రీమతి సుసుమ వెంకమ్మ శ్రీమతి వీణావాణి బుచ్చమ్మ శ్రీమతి కటుకం వీరాక్షి వాతాలు నిర్వహించారు. ఎటిత్వ సాంగ్ అండ్ డ్రామా విభాగంలో ఎని చేసే శ్రీ గోపాలమూర్తి దర్శకత్వం వహించారు.

దక్షిణ భారత నటీనట సమాజ్య వారు అంతకు ముందు సంవత్సరోత్సవ సందర్భంలో 'వాంటెడ్ ఫార్టీ' నాటకాన్ని శ్రీ కొత్త రఘురామయ్య పక్షంలో ప్రదర్శించారు దేశీయాంగ మంత్రిత్వ శాఖలో ఎచేసే శ్రీ జి వి సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో నిర్వహించబడిన ఈనాటకంలో రంగస్థలంపై శ్రీయం వి రమణారావు శ్రీ యం పాండురంగారావు, శ్రీ ఘూరి యం యస్. పుష్పలత ఎంతో ఉత్సాహంగా తమ పాత్రలు నిర్వహించారు.

సంగీతం, సాంస్కృతిక కార్యకలాపాలపైనే కాక ఆధ్యాత్మిక కార్యకలాపాలపై కూడా తెలుగువారు శ్రద్ధ చూపుతున్నారు.

ఢిల్లీ ఆంధ్ర సంఘం అధ్వర్యంలో రామకృష్ణపురం మందిరంలో నలభై రోజులుగా నిర్వహింపబడుతున్న మహాభారతం హరికథా కార్యక్రమం జయప్రదంగా కొనసాగడమే కాక, అనేక ఉన్నత పదవులలోవున్న ప్రముఖులను ఆకర్షించింది.

కేంద్ర మంత్రులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి, శ్రీ రఘురామయ్య, వారిపత్నీమణులు ఈ కార్యక్రమం తిలకించారు. అతిథుల వాగాయణదాసు శిష్యులు శ్రీ కడలి వీరరాజు భాగవతార్ తాము స్వయంగా రచించిన హరికథా కార్యక్రమాలు యిచ్చారు. ఈయనతూర్పుగోదావరిజిల్లావాస్తవ్యులు.

కార్యక్రమాలను స్థానిక రామకృష్ణపురం ఆంధ్ర సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నగరంలో చురుకుగా ఎనిచేసే సంఘాలలో ఇదొకటని పేర్కొనవలసింది. రామకృష్ణపురం ఆంధ్ర సంఘానికి ప్రణాళిక సంఘంలో అధికారి శ్రీ కోదండ రామయ్య అధ్యక్షులు. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. వి యస్ మూర్తి

—శ్రీఆదిరాజు వెంకటేశ్వరరావు

దక్షిణ ఢిల్లీ ఆంధ్ర సంఘంవారు ప్రదర్శించిన "కన్యాశుల్కం" నాటకంలో బుచ్చమ్మను బుట్టలోపేసే ప్రయత్నంలో వున్న గిరీశం.

న్యూఢిల్లీ లేఖ

పశ్చిమాసియాలో సుస్థిర శాంతికై కృషి: సాదత్‌కు స్వాగత మిస్తూ ఫోర్డ్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 28— ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్‌కు స్వాగతం చెబుతూ అందరికీ ఆంగీకారయోగ్యమైన రీతిలో పశ్చిమాసియాలో శాంతిసాధనకై కృషిని కొనసాగించగలమని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నిన్న ఎకటించారు.

అమెరికాలో పదిరోజులపాటు పర్యటనకై సాదత్ నిన్న ఇక్కడికి వచ్చారు.

"మా మైత్రిలోనిమానవ పరిణామాలకు సాదత్ రాక నిదర్శన"మని ఆయన అన్నారు. ఉభయపక్షాలకు ప్రయోజనకరమైన రీతిలో పశ్చిమాసియాలోని దేశాలన్నిటితో స్నేహ సంబంధాలనే అమెరికా కాంక్షిస్తున్నదని ఫోర్డ్ అన్నారు.

'మధ్య ప్రాచ్యంలోని అన్ని దేశాలకు ఆంగీకార యోగ్యమైన సాధనకై అమెరికా తన యత్నాలను కొనసాగించగలదని" ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగ శాఖ మంత్రి కిసింజర్ కృషి ఫలితంగా ఇటీవల ఇరిరెల సినాయ్ ఒప్పందం శాంతికి దారితీయగలదని ఆయన ఆశాభావం ఎకటించారు.

ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ సమాధాన మిస్తూ, నేనాడు ఒప్పందం సాధ్యపడేటట్టుగా చేయడంలో అమెరికా జరిపిన కృషికి కృతజ్ఞత తెలిపారు 'అరబ్, ఇజ్రాయెల్ సంపూర్ణ పరిష్కారం దిశలో ఈ ఒప్పందం ముఖ్యమైన ఒక మలుపుగా" భావించతగినదని ఆయన అన్నారు.

సూయెజ్ కాలువపై రాకపోకలను తిరిగి ప్రారంభించడంలో సహాయంచేసినందుకై అమెరికాకు ఆయన ధన్యవాదాలర్పించారు.

న్యాయమైన శాంతి సాధనకు ఎల్లప్పుడు మనం కలసి కృషి చేయాలి" అని ఆయన అన్నారు.

సాదత్ అమెరికా పర్యటనను, అమెరికాతో సంబంధాలు పెంపొందించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్న అరబ్ విద్యార్థులు వైట్‌హౌస్ వెలుపల నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు.

లయోలా కాలేజీ లెక్చరర్ శ్రీ రామస్వామి మృతి

విజయవాడ, అక్టోబరు28— ఆంధ్ర లయోలా కాలేజి బోటనీ శాఖ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎస్.రామస్వామి నేటి ఉదయం మరణించారు. అయన కొంతకాలంగా డిపిరితిత్తుల వ్యాధితో బాధపడుచున్నారు. అయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. ఇద్దరు కుమార్తెలు ధార్య వున్నారు. శ్రీ రామస్వామి వయస్సు 45 సంవత్సరాలు.

బలహీన వర్గాల ప్రగతికి పథకాలు: మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు వివరణ.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 28— ప్రధాని ప్రోగ్రాం వచ్చినదని జిల్లా ఆర్థిక వనరుల శ్రీమతి ఇందిరా గాంధి నూతన ఆర్థిక లక్ష్యం తెలుసుకోవడానికి ఆంధ్ర ప్రాంతి కార్యక్రమం అమలుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్నదని. ఈ 19 రోజులలో 19 కృషిచేస్తూ ఎట్టాల ప్రదానోత్సవం నీటి లక్షిత పాయల కార్యక్రమాలను బలహీనవర్గాల, రిహదారుల అభివృద్ధి. బలహీనవర్గాల సాంఘిక సంక్షేమంకోసం ప్రత్యేక పథకాలను ప్రారంభించడానికి వచ్చే నెల జనవరి ఒకటవ తేదీ నుంచి 19 వ తేదీవరకు ఎంప్లాయీస్ రజతోత్సవాలను ఘనంగా జరపవలెనని రాష్ట్ర రవాణాదారులు భవనాలశాఖ మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు విజ్ఞప్తిచేశారు.

ఎంప్లాయీస్ రజతోత్సవాల ఏర్పాట్ల ఎరిశీలనకు శ్రీ వెంకటరావు అధ్యక్షతన నేటి ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, సమితుల అధ్యక్షులు, అధికారు, అనధికార ప్రముఖులు పెక్కుమంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె ఎస్ శర్మ ప్రసంగిస్తూ అయిదుకోట పెట్టుబడితో జిలాలో సన్నకారు రైతుల అభివృద్ధి నిమిత్తం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని మహిళా ఆర్థిక సంస్థను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఉపాధికి ఒక విద్యార్థికి ఒక ఉద్యోగం" అనే ప్రాతిపదికతో కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని, జిల్లాలో క్రమం చేపట్టుచుంది. ఈ సంక్షేమ కార్యక్రమాలద్వారా బలహీనవర్గాలవారికి చేయూత కలుగుతుందని అన్నారు.

దేశంలో మద్యపానం అమలులో వున్నందువల్ల ఎక్కువగా నష్టపోయేది బలహీనవర్గాలవారే అయినందున రేపటి సమావేశం కార్యక్రమాలలో మద్య నిషేధం అంశంగా ప్రజలలోను ముఖ్యంగా బలహీనవర్గాలలోను ఏకకంఠంతో దేశంలో పూర్తి మద్యనిషేధం అమలుద్వారా ఇచ్చ మానికి వాంచి వదనం ఎలుకపడినదనిగా ప్రార్థిస్తున్నాను.

కోటేశ్వరరావు, కార్యదర్శి. హరిజన, క్రిస్టియన్ యూత్ లీగ్, పెదోవేపేట, విజయవాడ-3.

మద్యపానసనిషేధానికి ఉద్యమం

వచ్చేనెల ఒకటి నుంచి 19వ తేదీవరకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రీ అవతరణ మహోత్సవం, ఎంప్లాయీస్ రజతోత్సవం, సైహూజాయంతిప్రధానిఇందిరా గాంధి జన్మదినోత్సవాల సందర్భంగా ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి దోహదంగా పెక్కు సంక్షేమ కార్యక్రమాలు జరుపనున్నారు. ఇప్పుడు కూడా వీరి పేషీలోని సిబ్బందికి జీతాలు లేక సిబ్బంది నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎత్రికల ఏజంట్లు కూడా ఎత్రికల సరఫరాను నిలిపివేసే అవకాశాలు వున్నాయి. ప్రభుత్వంవారు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకొని నిధులను సమకూర్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించవలసినదని కోరుతున్నాను.

గ్రంథాలయ సిబ్బందికి కూడా డి. ఎ. మెట్రో పే స్కేళ్ళను ప్రకటించవలసిన ఇంతవరకు ఉత్తర్వులను జారీచేయలేదు. గతంలో ప్రభుత్వానికి సమర్పించిన పే స్కేళ్ళను, డి. ఎ హెచ్చింపులను సరిచేసి ఎప్పటికప్పుడు ఉత్తర్వులు జారీచేయడం ఇప్పటికైనా ఈ సమస్యలు తీర్చి పేషీలోని సిబ్బంది నిరాశతో ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యలు త్వరలో పరిష్కరించి తగిన ఉత్తర్వులను త్వరలో జారీచేయవలసిన ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

కె వి గోపాలరావు
సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ, నల్లగొండ

జనవాక్యం

జిల్లా గ్రంథాలయ సంస్థల సిబ్బందికి జీతనాతాలు

జిల్లా గ్రంథాలయ సంస్థలు ప్రత్యేకంగా తెలంగాణాప్రాంతంలోని సంస్థలు గత ఎంపత్సరంనుంచి ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్లు మొదలయినవాటిని ప్రతి మే జూన్ నెలలో విడుదలచేసేది. ఈ సంవత్సరానికి సంబంధించిన గ్రాంట్లను పంజూరుచేస్తూ ఇంతవరకు ఉత్తర్వులు ఇవ్వలేదు. పరిపాలన నిధులు లేక సిబ్బంది జీతాలు, పత్రికల బిల్లులు, కరెంటు బిల్లులు మొదలయినవి చెల్లించలేదు. ముఖ్యంగా ఈ జిల్లాలో కడచిన రెండు నెలలనుంచి జీతాలు లేక సిబ్బంది నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎత్రికల ఏజంట్లు కూడా ఎత్రికల సరఫరాను నిలిపివేసే అవకాశాలు వున్నాయి. ప్రభుత్వంవారు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకొని నిధులను పంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసినని కోరుతున్నాను.

గ్రంథాలయ సిబ్బందికి జీతాలు లేక సిబ్బంది నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎత్రికల ఏజంట్లు కూడా ఎత్రికల సరఫరాను నిలిపివేసే అవకాశాలు వున్నాయి. ప్రభుత్వంవారు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకొని నిధులను పంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసినని కోరుతున్నాను.

కె వి గోపాలరావు
సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ, నల్లగొండ

మద్యపానసనిషేధానికి ఉద్యమం

వచ్చేనెల ఒకటి నుంచి 19వ తేదీవరకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రీ అవతరణ మహోత్సవం, ఎంప్లాయీస్ రజతోత్సవం, సైహూజాయంతిప్రధానిఇందిరా గాంధి జన్మదినోత్సవాల సందర్భంగా ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి దోహదంగా పెక్కు సంక్షేమ కార్యక్రమాలు జరుపనున్నారు. ఇప్పుడు కూడా వీరి పేషీలోని సిబ్బందికి జీతాలు లేక సిబ్బంది నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎత్రికల ఏజంట్లు కూడా ఎత్రికల సరఫరాను నిలిపివేసే అవకాశాలు వున్నాయి. ప్రభుత్వంవారు ఈ విషయంలో తక్షణ చర్య తీసుకొని నిధులను పంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసినని కోరుతున్నాను.

కె వి గోపాలరావు
సభ్యుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ, నల్లగొండ

గుంటూరు లేఖ

పట్టణంలో నానాటికి పెరుగుతున్న దోమల బెడద

రాష్ట్రంలో ప్రధాన పట్టణాలలో ఒకటైన గుంటూరు ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలలో ఎంతగానో వెనుకబడి వుంది.

మురికి వీధులలో, మలినమైన ప్రాంగణాలలో దోమల వీరవిహారం చేస్తుంటాయి.

కోటాలుపేట, అరిసెగార్, ఇందిరానగర్, శివరామనగర్, మహమ్మదాబాద్ బొంగరాలబీడు తదితర మురికి వాడలలో సుమారు 10 వేలమంది పేదజనులు, కూలీలవాడు, బ్రాడీపేట అరండల్‌పేట, అగ్రహారం తదితర ప్రాంతాలలో సుమారు అయిదువేల మురికివాడలలో నివసిస్తున్నారు.

ఈ విధంగా గుంటూరు పట్టణంలో దోమలపెరుగుదలకు ప్రధానంగా ఈ కింది కారణాలను పేర్కొనవచ్చు.

1) అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేని కారణంగా మురుగుకాల్వలు పొంగి పొరలి కలుషిత వాతావరణాన్ని ఏర్పరచడం (2) రహదారులను, మురుగు కాల్వలను నిత్యం ఊడిసిలో నిల్వవుంది క్షయిరకత పోవడం, 3 పట్టణం మధ్యలోనుంచి రెండుపర్లాంగుల విస్తీర్ణంలో రెండు గోడలమధ్య వున్న రైలుబాట అంతటా ఆడు అలం పెరిగి వాటి బొడ్డిగా మారడం.

4 మలేరియా డివిజన్‌వారు క్రిమిసంహారక ఔషధాలు తదితరమైన కార్యక్రమాలు లేశమాత్రమైన చేపట్టకుండా వుండడం. గృహస్థులు ఇంటిలోని కప్పుసు వీధులలోకి విసిరివేయడం ఎల్లలను మలమూత్రాదులను విసర్జించడానికి ఇంటి ఎదుట రహదారిపై కూర్చుంటిబెట్టి రోత్తను పాకిబోర్లుగా చేయడం.

ఇటీవల గుంటూరు పర్యటించిన రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ జల్లా సుబ్బారాయుడు ఒక ప్రకటనచేస్తూ గాంధి జయంతినాడు గుంటూరు అండర్ గ్రౌండ్ డ్రైయినేజి పని ప్రారంభమౌతుందని అన్నారు. కాని ఇప్పటివరకు ఆ కార్యక్రమం చేపట్టలేదు.

దోమలు తదితర క్రిమిసంహారక చర్యలను చేపట్టడానికి నియమించిన ప్రభుత్వం గుంటూరు మలేరియా నిర్మూలనశాఖ తీరు చాలా విచిత్రం. ఈ శాఖ కార్యాలయ

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అలవరచే బోధనా పద్ధతి

—విజయవాడ సదస్సు సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 27— పాఠ్య ప్రణాళికను పునర్వ్యవస్థీకరించాలని విద్యార్థులలో శాస్త్రీయ ఎమెర్సనాత్మక హేతువాద దృక్పథాన్ని కల్పించడానికి వీలుగా బోధనవిధానంలో చాలా తేడాలని 20 అంశాల కార్యక్రమం వెలిక్కడజరిగిన ఉన్నత విద్యాసదస్సు నేడు కోరింది

సదస్సు రెండు రోజులపాటు వివిధ అంశాలపై జరిపిన చర్చలలో పెట్టిన సిఫారసులు చేసింది

పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలను మరింతగా నెలకొల్పాలని. అవసరమైన సాధనసంపత్తి వున్న కళాశాలలో పీజీ కోర్సులు ఏర్పాటు చేయాలని సదస్సు సూచించింది అధ్యాపకులకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని. పాఠశాలలో చేసే బోధనకు రోడుగా విద్యార్థులు స్వయంగా విజ్ఞానార్జన చేసుకోవడానికి వీలుగా సదస్సులు నిర్వహించాలనిసూచించింది

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో హ్యూమనిటీస్, సోషల్ సైన్సెస్‌లో బోధన భాషగా తెలుగు వుండాలని సదస్సు సిఫారసుచేసింది ఇంటర్మీడియట్ విద్య. సెకండరీ ఉన్నత విద్యలమధ్య ఏర్పడే ఖాళీ పూరించడానికి వీలుగా పాఠం దిద్దబడాలని సదస్సు సూచించింది. జాతీయస్థాయిలో కాంపిటిటివ్ పరీక్షలు హాజరుకావడానికి వీలుగా బోధన భాష ఇంగ్లీషు వుండాలని సూచించింది అయితే విద్యార్థులు తమ చిత్తం వచ్చిన బోధన భాష ఎన్నుకోవడానికి అవకాశం వుండాలని కూడా సదస్సు సూచించింది

ప్రతి 500 మంది విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరును నియమించడం ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సదస్సు కోరింది.

స్త్రీలకు సమాన విద్యావకాశాలు

ప్రాథమిక విద్యాస్థాయి తర్వాత కూడా స్త్రీలకు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టాలని. పురుషులతోపాటు వారికి విద్యావకాశాలు కల్పించాలని. స్త్రీలకోసం ప్రత్యేకంగా పోస్ట్‌గ్రాడ్యుయేట్ కళాశాలను నెలకొల్పాలని సదస్సు సూచించింది.

పాఠ్య ప్రణాళికలో నైతిక, ఆధ్యాత్మిక అంశాల బోధన కూడా భాగంగా చేర్చాలని సదస్సు సిఫారసు చేసింది

అధ్యాపకుల విధులకు ఆటంకం కానంతవరకు, ప్రయివేట్ ట్యూషన్‌లపై నిషేధం విధించ నవసరంలేదని. టీచర్ ప్రవర్తన నియమావళి రూపొందించుకోవాలని రాజకీయ ఎజెండాలో టీచర్‌లు సంబంధాలు పెట్టుకోరాదని. అధ్యాపకులు ఉపాధ్యాయుల ప్రతినిధులు విశ్వవిద్యాలయాలు. తదితర పాలన సంస్థల నిర్వహణలో పాల్గొనడం యు.జి.సి స్కేల్స్ వెంటనే అమలు జరపడం మన్నగు కోర్కెలు కూడా సదస్సు సిఫారసులలో వున్నాయి

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మానవశక్తి వినియోగంపై ప్రణాళికను రూపొందించుకోవాలని. ఉత్పత్తిని అధికం చేయడానికి జాతీయ జల, విద్యుత్ గ్రిడ్‌లు ఏర్పాటుచేయాలని. మిగులు భూమిని ఎంపిక్కీకి బదులుగా సహకార వ్యవసాయ ఎద్దతి ప్రవేశపెట్టాలని. అంతరానితనాన్ని నిర్మూలించాలనికూడా సదస్సు సిఫారసు చేసింది

వృత్తి ప్రధానమైన కోర్సులు: మంత్రి శ్రీ వెంకట్రావు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 27— రెండు రోజులపాటు ఇక్కడి ప్రభుత్వకళాశాలలో జరిగిన ఉన్నతస్థాయి సదస్సు నేటి సాయంత్రం ఇక్కడ ముగిసింది. ప్రధాని ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు సందర్భంగాను మారుతున్న సామాజిక లక్ష్యాల దృష్ట్యాను ఉన్నత విద్యా రంగంలో చేయవలసిన మార్పులను గురించి సదస్సు పెక్కు సూచనలు చేసింది

నేటి సాయంత్రం ముగింపు సమావేశంలో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ దేవన మోలు వెంకట్రావు ప్రసంగిస్తూ. పారిశ్రామికతకు వృత్తి ప్రాధాన్యంగల కోర్సులు ప్రవేశపెట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయం ప్రధాన జీవనాధారం అయిన మనదేశంలో. విద్యా వ్యవస్థ వ్యవసాయ రంగం అవసరాలకు ప్రధానంగా తీర్చేదిగా వుండాలని శ్రీ వెంకట్రావు సూచించారు

కాంపిటిటివ్ పరీక్షలలో రాష్ట్రంలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేట్లు ఎన్నిక అయ్యేట్లు తగు చర్యలు గైకొనాలని అయన కోరారు

రెండు రోజులలో వివిధ బృందాలు వివిధ అంశాలపై జరిపిన చర్చలను జవహర్‌లాల్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం వి రాజగోపాల్ క్రోడీకరించారు. సదస్సు సిఫారసులు వివాదరహితమైనవిగా వున్నాయని వీటి అమలుకు పాలనా వ్యవస్థలు. విద్యావ్యవస్థను సహాయత్తం చేయాలని అయన సూచించారు

సదస్సు నిర్వాహక సంఘం గౌరవాధ్యక్షుడు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అర్. వి హనుమారెడ్డి వందన సమర్పణ చేశారు

వెంటపడిన మృత్యువు

గాంధీనగర్, అక్టోబరు 27— ప్రాణరక్షణకై స్థలం మారిన ఒక కుటుంబం అక్కడి కూడా మృత్యువును తప్పించుకోనలేకపోయిన ఉదంతం నేడిక్కడి వెల్లడైనది

అనుగుడు సప్పలు గల ఒక కుటుంబం ఒక చెట్టు క్రింద నివసిస్తూ వుండేది. మొన్నటి తుపానులో ఆ చెట్టు కూలవచ్చునన్న భయంతో మరోచోటికి పోగా అక్కడ ఒక గోడ కూలి. దాని క్రింద పడి ఆ కుటుంబంలోని వారంతా మరణించారు.

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తున్న గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ ఈ విషాదోదంతాన్ని వివరించి. తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆర్. టి. సి. లో ఆయిల్ పొదుపుకు పథకం

డ్రైవర్‌లకుబహుమతులుఇస్తున్నట్లు చైర్మన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 27— ఆయిలు వినియోగాన్ని పొదుపు చేసేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డ్రయివర్‌లకు బహుమతుల పథకాన్ని ప్రవేశపెడుతున్నది. ఈ పథకం కింద ప్రతి డిపోలోను నెలవారిన రీతులకు అధికంగా మైలేజి సాధించిన డ్రైవర్లు ముగ్గురికి వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తారు.

మొదటి బహుమతి కింద 300 రూపాయలు, రెండవ బహుమతి కింద 200 రూపాయలు, మూడవ బహుమతి కింద 100 రూపాయలు డ్రయివర్‌కు ఇస్తారు.

ఆర్. టి సి చైర్మన్ శ్రీ పి. నరసింగరావు నేటి సాయంత్రం విలేకరులు సమావేశంలో ఈవిషయం ప్రకటించారు ప్రస్తుతం ఆర్. టి. సి. లో కిలోమీటరుకు నగటున నాలుగు కిలోమీటర్లు రన్నింగ్ వస్తున్నదని. దానిని 4 2 కిలోమీటర్లు చేయాలన్నది ఆర్. టి. సి. సంకల్పమని అయన చెప్పారు. ఒక్క పాయింటు కిలో మీటరేట్ పెరిగినట్లయితే సంస్థకు సంవత్సరానికి 25 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని అయన తెలిపారు

రాష్ట్రంలోని మొత్తం 76 డిపోలకు ఈ ప్రోత్సాహక పథకం నవంబరు నెల నుంచి అమలులోకి వస్తుంది. కార్పొరేషన్ ప్రస్తుతం నడుపుతున్న దాదాపు 4000 బస్సులకు రోజూ 2,50,000 లీటర్ల డీజిల్ ఆయిలు అవసరమవుతున్నదని అయన చెప్పారు.

డ్రయివర్ల డ్రయివింగ్ అలవాట్లలో మార్పు తేవడానికి తద్వారా ఆయిల్ వినియోగంలో పొదుపు సాధించడానికి ఒక మార్గంగా డ్రయివర్‌లకు శిక్షణనిచ్చేందుకు ప్రతి జిల్లాలో అరుగురు ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించడం జరిగిందని శ్రీ నరసింగరావు చెప్పారు

విలేకరుల సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజరులు శ్రీని శేషగిరిరావు శ్రీ ఎం పి అనంత. డివిజనల్ మేనేజరు శ్రీ ఎస్. వెంకటనారాయణ కూడా పాల్గొన్నారు.

నేటి సాయంత్రం డివిజనల్ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్. టి సి. అధికారుల విశ్రాంతి మందిరాన్ని శ్రీ నరసింగరావు ప్రారంభించారు. బస్‌స్టాండులో ఏర్పాటు చేసిన స్టేషన్ మేనేజరు కార్యాలయాన్ని. సిబ్బంది రిక్రియేషన్ క్లబ్బును కూడా అయన ప్రారంభించారు.

ఇందిర అభిభాషణలు

(1 వ పేజీ తరువాయి)

దేశంలో ప్రజాస్వామిక సంప్రదాయాలను రూపొందించుకోవడానికి జరిగిన కృషిని వివరిస్తూ, భారతదేశ రాజ్యాంగ నిర్మాతలు. ప్రజాస్వామిక సంస్థలు నిర్మాణం తడానికి" మా స్వాతంత్ర్య పోరాటపు అహింసాయుత స్వభావం. శాంతియుతంగా క్రమబద్ధంగా మార్పు జరగాలనే మా కాంక్ష ప్రజలకు నిర్ణయాధికారం వుండితీరాలనే మా విశ్వాసం" కారణమని ప్రధాని అన్నారు.

"రాజ్యాంగాలు స్థబ్దమైనవి కాదు" అని ఆమె అన్నారు తమ కాలానికి అనుగుణంగా రాజ్యాంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలని. భవిష్యత్తులో ప్రజలు కాంక్షించవచ్చుననే విషయం మా రాజ్యాంగ నిర్మాతలు ముందుగానే ఊహించారు అని ఆమె అన్నారు

"రాజ్యాంగాలు ప్రజలకోసం రూపొందించబడినవి. రాజ్యాంగాలకోసం ప్రజలు కాదని ప్రజాస్వామ్యం మార్పులేనిది. మార్పులేనిదేదీ కాదని" చెప్పిన జవహర్‌లాల్ నెహ్రూ దూరదృష్టిని ఆమె వివరించారు.

తమ తరహా ప్రజాస్వామ్యం. సర్వత్రా అనుసరణీయమని కొన్ని దేశాలు భావిస్తుంటాయని. అయితే అది క్రమేణా రూపొందుతూ వచ్చినదని. సంస్థానాలకు మంచిదిగా తోచినది. తప కాలానికి మంచిది కాదని కాము భావించడం వారి తర్వాత తరాల వారు నూతన చారిత్రక పరిస్థితులలో తదనుగుణంగా పునః పరిశీలించడం జరగగలదనే" విషయాన్ని వారు విస్మరిస్తున్నారని ప్రధాని అన్నారు

ప్రజాస్వామ్య ఎద్దతులో అధికారానికి రాలేని పార్టీలవల్ల ఉత్పన్నమయ్యే రాజ్యాంగ విడ్డతమైన రాజ్యాంగేతరమైన సవాళ్ళ విషయంలో అప్రమత్తంగా ఉండాలని శేషవాదస్థలో ఉన్న ప్రజాస్వామ్య దేశాలకు అమె హెచ్చరిక చేశారు.

తిరుపతివద్ద కారుతో టూరిస్టు బస్సు ఢీ: ఇద్దరి దుర్మరణం

(ఆంధ్రజ్యోతి ఎలేకరి)

తిరుపతి, అక్టోబరు 28— ఇక్కడకు పడీపేరు మధ్యలో నిన్న సాయంత్రం మద్రాసు నుంచి తిరుమల వస్తున్న ఒక కారును టూరిస్టు బస్ ఢీ కొనడంతో డ్రైవర్. ఒక స్త్రీ అక్కడికక్కడే మరణించారు. గాయపడినవారిని అస్పత్రిలోచేర్చారు. ఈ ప్రమాదంపై పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

దేవాలయం వెలుపల ఒకని మృతి

శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలలో నిన్న క్యూలో నిలుచున్న ఒక వ్యక్తి మరణించాడు

సుద్రాయి నగరంలో రవాణాపథంపై ఎడుగాలుగేట్టుగా నిలిచిపోయిన టాగార్ మెమోరియల్ థియేటరు నిర్మాణాన్ని భారతి మెమోరియల్ కమిటీ తిరిగిచేపట్టినట్టు తమిళనాడు విద్యామంత్రి శ్రీ నెడుంజెళియన్ ప్రకటించారు.

ఒంగోలు-నెల్లూరులమధ్య రోడ్డు రవాణాకు ఆటంకం

భారీవర్షాలవల్ల వల్లూరు వద్ద రోడ్డుకు గండ్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, అక్టోబరు 26— భారీవర్షాలు పడి నేడు పొలాంపై కి ప్రవహిస్తున్నది. ఫలితంగా వల్లూరు సమీపంలో రోడుకు గండ్లుపడిన ఫలితంగా ఒంగోలు నెల్లూరు ఎట్టణాల మధ్య రోడ్డురవాణా నిలిచిపోయింది.

వల్లూరు, పెద్దూరు టాంకులకు గండ్లు కొట్టడం కలిగివున్నదాడు కింద పేర్కొన్న విధంగా అదనంగా పంటదార తీసుకొనవచ్చునని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియచేశారు సమీపంలో ఒక టవ చెరువు నుంచి ఎదిన తేదీలోగా కిలోలు అదనంగా పంటదార తీసుకొనవలసి వుంటుంది

తీసుకున్న ఆదాయం పరాలకు చెందిన రేషన్ షాపులకు ఒక కిలో బియ్యం ఆదాయం పర్యాలకు చెందినవారికి రెండు కిలోలు అదనంగా పంటదార ఇస్తారు.

హిందూస్తానీ సంగీత కర్త అమీర్ ఖుస్రూ స్మృత్యర్థం విడుదలైన తపాలా బిళ్ళ. ఆయన జీవిత గ్రంథాలను రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు బహూకరిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ వి. సి. శుక్లా

బీరూట్‌లోని భారత రాయబార కార్యాలయంలో సాయుధుల ప్రవేశం

బీరూట్, అక్టోబరు 27— బీరూట్‌లోని భారత రాయబార కార్యాలయం వున్న ఒక భవనంలోకి సాయుధులైన పాలస్తీనావాదులు బలవంతంగా ప్రవేశించినట్టు దౌత్య వర్గాలు పేర్కొన్నాయి.

ఇందుకు సంబంధించిన వివరాలు తెలియరాలేదు అయితే భారత రాయబార కార్యాలయంలోనూ, అదే భవనంలో వున్న డచ్, వెనుజులా దౌత్య కార్యాలయాలు కొందరాదులు మినహా నిర్జనంగా వున్నట్లు తెలుస్తున్నది

కాల్పులు జరపడానికి అనువైన స్థలాలుగా ఆ కార్యాలయాలను ఉపయోగించుకొనాలని సాయుధులైన ఆ వ్యక్తులు భావించినట్లు కనిపిస్తున్నది

లెబనాన్ రాజధానిలో దౌర్జన్య కాండ విస్తరిస్తున్న దృష్ట్యా బీరూట్‌ను వదలి వెళ్ళవలసిందిగా ఇప్పటికే రాయబార కార్యాలయాలు తమ దేశీయులకు సలహా ఇచ్చాయి

అమెరికా ఎత్తిపై జర్మనీ రాయబార కార్యాలయాలు కూడా ఇలా విజ్ఞప్తులు చేసిన వాటిలో వున్నాయి

స్వచ్ఛందంగా గుప్తధనం వెల్లడించే వారికి అవకాశం

—డిసెంబరు నెలాఖరువరకు గడువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 28—గుప్తంగా వుంచిన ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెంటనే వెల్లడించి ప్రాసిక్యూషన్ బారినుంచి విముక్తిపొందవలసిందిగా ఇన్‌కంటాక్స్ కమిషనర్ ఒక ఎత్రికలో ప్రకటనలో విజ్ఞప్తిచేశారు ఈ విధంగా గుప్త ఆదాయాన్ని వెల్లడించేందుకు వచ్చే డిసెంబరు 31 వ తేదీవరకు అవకాశం ఇచ్చారు

గుప్తధనం స్వచ్ఛందంగా వెల్లడించ వారికి రాయితీ ఎదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు విడుదలైనదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

గుప్తధనాన్ని వెల్లడించడానికి నిండ వలసిన నిర్ణీతపారాలు ఎజయవాడ విశాఖపట్నం అనంతపురం కాకినాడ, నెల్లూరులలోని ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కమిషనరుల కార్యాలయంలోని ఎక్సైజ్ రిలేషన్స్ ఆఫీసరు నుంచి ఇంటూరు రాజమండ్రిలోని ఇన్‌కంటాక్స్ ఆఫీసరుల నుంచి హైదరాబాద్‌లోని ఇన్‌కంటాక్స్ కమిషనరుల కార్యాలయంలోని ఎక్సైజ్ రిలేషన్స్ ఆఫీసరు నుంచి పొందవచ్చు

ఈ ఎత్రికలందుకు వచ్చేవారు ప్రాసిక్యూటర్లు. పెనాల్టీల బారను తప్పించుకోగోరేవారు చివరి నిముషందాకా వేచి వుండక, వెంటనే ఇన్‌కంటాక్స్ కమిషనర్‌లను కలుసుకొనవలసిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తిచేశారు

ఈ ప్రకటనను విజయవాడ ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎం సీతారామయ్య నేడు ఇక్కడ ఎత్రికలను విడుదల చేశారు

మధ్యప్రదేశ్, ఆంధ్ర నదీజలాల వివాదం

నవంబరు మొదటి వారంలో పరిష్కారం కాగల సూచన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 27— గోదావరి జలాల ఎంపిక్కీకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య వున్న వివాదం నవంబర్ మొదటి వారంలో పరిష్కారం కాగలదని భావిస్తున్నారు ఈ వివాదం పరిష్కారం నిమిత్తం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ పి పాఠి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావులో చర్చలు జరిపేందుకు నవంబర్ మొదటి వారంలో హైదరాబాదు వెళ్ళనున్నారని తెలుస్తున్నది

నదీజలాల సమస్యపై ఆంధ్ర మహారాష్ట్ర, ఒరిస్సాల మధ్య పరిష్కారాలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి చీఫ్ ఇంజనీర్ శ్రీ బి హెచ్ కృష్ణమూర్తితో కూడిన ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం ఆక్టోబరు 25 వ తేదీన భోపాల్‌లో మధ్యప్రదేశ్ అధికారులతో చర్చలు జరిపి. ముఖ్యమంత్రులు ఎత్తుకుంటీసుకొనడానికి సంసిద్ధంచేసే ప్రాథమిక అంశాలను రూపొందించారని తెలుస్తున్నది

ఈ అదనపు కోటా తీసుకొనవలసి వుంటుంది

రైల్వే గార్డు దారుణహత్య

హైదరాబాద్ అక్టోబరు 27— నేటి ఉదయం పూనా-సికింద్రాబాద్ ప్యాసింజరు గార్డు కె ఎల్ రాకన్ విశాఖాపట్నం స్టేషన్‌కు బండి వచ్చినప్పుడు రిక్షాపై మీద ఎడి ఉండగా అయనను అస్పత్రికి తీసుకొని వెళ్ళారు అయితే అప్పటికే అయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు

విశాఖపట్నం ముందు స్టేషన్‌లో రైల్వే సొమ్మువున్న పెట్టెను సికింద్రాబాద్‌లో అప్పగించడానికి అయనకు అప్పగించడం జరిగింది. ఎవరో దుండగులు పెట్టెను బలవంతంగా కొట్టి అందులోని సంచులలోని డబ్బు తీసుకొని. సంచులను చించివేయడం పారవేశారని తెలుస్తున్నది

ఈ సంఘటనను గురించి తెలియగానే బ్రేక్‌వాన్‌ను రైలునుంచి అప్పించి రైల్వే పోలీసులు విచారణ ప్రారంభించారు

'ప్రతికి మద్దతు ధర నిర్ణయించడం అవసరం'

—కేంద్ర ప్రభుత్వానికి ఆచార్యరంగా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 27— ప్రభుత్వం ప్రతి మిరపకు నిర్ణయించిన కారణంగా రాష్ట్రంలో ప్రతి రైతులు ఎన్నో కష్టాలు గురిఅవుతున్నారని అచార్యరంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్‌కు తెలియచేశారు

మహారాష్ట్ర ప్రభుత్వం తమ రైతులకు ఈవిషయంలో కల్పిస్తున్న ప్రోత్సాహం ఆంధ్రప్రదేశ్‌లో కొరవడి ఉండలేదని, ఎలా చెప్పగలమని ప్రశ్నించారు తమ రాష్ట్రప్రభుత్వం మధ్యలో రైతులకు చెల్లించిన ధరకు కూడా కొనుగోలు చేయడంలేదని శ్రీ రంగా పేర్కొన్నారు

ప్రతికి సరసమైన ధర ఏర్పాటు చేయకపోతే రైతులు ప్రతిసారి తగ్గిందనవచ్చునని శ్రీ రంగా ఫకరుద్దీన్ అలీ అహమ్మద్‌కు పంపిన ఒక లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు

ప్రతి రైతుల కష్టనష్టాలను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని శ్రీ రంగా పేర్కొన్నారు

ప్రతి రైతులకు నిరాశ కలిగించే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తే గతంలో వలె ప్రభుత్వం మరల అతి విలువైన పరిపక్వ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసే ప్రతిని దిగుమతి చేసుకొనవలసి వస్తుందని అయిన హెచ్చరించారు

మిల్లు యజమానులు లయాటలాడే మిలాగుడ్డి ధరప్రాతిపదికపై ప్రతిధర నిర్ణయించే మిల్లు యజమానుల లాభాలను తగ్గించి వేలాది ప్రజలకు ఉపాధి కలిగించే ప్రతి రైతులను ఆదుకొనవలసి అయిన కోరారు.

సుమారు మూడు లక్షల మంది ప్రతి రైతులు. వ్యవసాయ కూలీలు తదితరుల సంక్షేమాన్ని చూడడం ప్రభుత్వ కర్తవ్యం అని అయిన పేర్కొన్నారు.

ప్రపంచ శాంతి, సహకారం సాధనలో కామన్వెల్త్ ప్రాధాన్యం:

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— ప్రపంచ శాంతి. అభివృద్ధి కృషిలో ప్రపంచ దేశాలమధ్య అవగాహన, దేశాలమధ్య ఉద్రిక్తతల సడలింపు యత్నాలలో కామన్వెల్త్ ప్రధాన పాత్ర నిర్వహించగలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నేడిక్కడ అన్నారు.

పరిత్రాత్మకమైన పార్లమెంటు సెంట్రల్ హాలులో 21 వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభలను ప్రారంభిస్తూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 34 సభ్య దేశాలలో జరిగిన కామన్వెల్త్ నేటి ప్రపంచంలో శాంతి. పురోగతులకు అత్యంత ప్రధానమైన నిర్మాణాత్మకమైన బహుళ జాతుల సమైక్య వ్యక్తీకరణకు అపూర్వమైన ఉదాహరణ అని అయన పేర్కొన్నారు.

సభ్యదేశాలకు చెందిన 800 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు. భారతదేశంలో ఈ మహాసభ జరగడానికి రెండవ సర్యాయం.

విశ్వశాంతి. సౌభ్రాతృత్వం. ప్రజాస్వామ్య పరిపాలన. స్వేచ్ఛ. అన్న విధాలైన పరిపాలన. జాతి వివక్షల నిర్మూలన, అనే ఆశయాలే కామన్వెల్త్ దేశాల మధ్య గల సంబంధమని అయిన అన్నారు.

విభిన్న దేశాల మధ్యగల ఆర్థిక అసమానతలను క్రమేణా తొలగించడం కూడా దీని ఆశయమని అయిన పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు:

ఇవే ఆశయాలకోసం కృషి చేస్తున్న ఇతర అంతర్జాతీయ సంస్థలు వుండవచ్చు కాని కామన్వెల్త్‌కు విశిష్టత వున్నది

చరిత్రలో ఇటువంటి సంస్థలు బహు అరుదు అంతర్జాతీయ అవగాహన ఎర్పరచ సహకారం పెంపొందించడానికి దేశాల బౌద్ధిక సమైక్యత అనే ఆశయాల విషయంలో కామన్వెల్త్ అంతర్జాతీయ రంగంలో అపూర్వమైన ప్రయోగం

వివిధరంగాలలో కామన్వెల్త్ దేశాలు ఫలప్రదమైన సంబంధాలతో ఉమ్మడి కృషి జరిపాయి రానున్న సంవత్సరాలలో ఈ సహకారం పెంపొందగలదని భారతదేశం ఆశిస్తున్నది

మహోన్నతుడు, ఉదాత్తుడు అయిన అనాటి బ్రిటిష్ ప్రధాని అట్లీతోపాటు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ కామన్వెల్త్ నిర్మాతలలో ఒకరు.

మానవునికి గౌరవాన్ని. సోదరభావాన్ని పెంపొందించడంలో జరిపే కృషినిబట్టే కామన్వెల్త్ ఉనికి నిర్ణయించడం జరుగుతుంది

పార్లమెంటరీ ఎరిపాలన వ్యవస్థ కేవలం ప్రజాస్వామ్యంలో భాగం మాత్రమేకాదు ఎ సమాజాల రాజకీయ సంస్కృతిలో అది ఒక భాగం

పార్లమెంటరీ వ్యవస్థలు గురించి మరింత ప్రగాఢమైన అవగాహనకు ఈ సంస్థలను ఎటిం చేయడానికి ఈ మహాసభ దర్శకత్వం చేయగలదనే ఆశాభావాన్ని అయిన వ్యక్తంచేశారు

క్రికెటరాలు తమ మహాసభ మనదిలో 18 అంపైర్లను క్రికెట్ జరిగి టి

శ్రీ ధిల్లాన్ స్వాగతోపన్యాసం

లోక్‌సభ స్పీకర్ కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘం అధ్యక్షులు అయిన శ్రీ జి ఎస్ ధిల్లాన్ ప్రతినిధులకు స్వాగతమిస్తూ ప్రపంచ మంతటా పార్లమెంటరీ వ్యవస్థలు తీవ్రమైన ఒత్తిడులకు గురి అవుతున్నాయని అభివృద్ధి సాధక. సామాజిక పునరుజ్జీవంలో నాగరికంగా ప్రజాస్వామ్యం ఎంపికలకు ఉపయుక్తమనేదే నేటి సవాలు అని అన్నారు.

కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘం ఉపాధ్యక్షులు ఆర్ గుణదారి ప్రసంగిస్తూ "కామన్వెల్త్‌అన్న కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘం అన్న అర్థం సకల విధిత జాతులమధ్య స్నేహపూర్వక నేటి కల్పిత అని అన్నారు

ఈ సంఘం నూతన కార్యదర్శి శ్రీ రామ్‌పాల్‌కు స్వాగతం చెబుతూ రానున్న సంవత్సరాలలో ప్రపంచ శాంతి సౌభాగ్యానికు కామన్వెల్త్ సభ్యదేశాలు ఇతోధికంగా సహాయంచేయడానికి కామన్వెల్త్ పరంగా దోహదకారికాగలదని అయిన ఆశాభావం ప్రకటించారు

ఈ సంఘం 22 వ్యవస్థాపక మరియు జనరల్ మేనేజర్ శ్రీ కె ఆర్. రామస్వామి అధ్యక్షత వహించారు

రాష్ట్రంలో సిలిండర్ లైనర్స్ తయారు చేసే తొలి పరిశ్రమ

విజయవాడలో ప్రారంభం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 27— ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికంగా మోటారు వాహనాలు ఉపయోగించే సిలిండర్ లైనర్స్ తయారుచేసే పరిశ్రమ 'లైనర్స్ ఇండియా' రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ చైర్మన్ శ్రీ పి సంపతి నరసింగరావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభించారు.

అధునిక ఎద్దతులలో సిలిండర్ లైనర్స్ తయారుచేసే ఈ పరిశ్రమకు పదిలక్షల రూపాయలు ఖర్చుపయింది. ఆంధ్రప్రదేశ్‌లో మైనర్లు కాల్పులు కాల్పులు సిలిండర్ బ్లాక్స్ తయారు చేసే పరిశ్రమకు ఇప్పటికే కేంద్రప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం సమకూర్చాయి

ఫ్యాక్టరీని ప్రారంభించిన శ్రీ నరసింగరావు ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని పరిశ్రమకు సహాయం చేయాలనే ఉద్దేశంతో. ఆర్ టి సి లో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పడం జరిగిందని చెప్పారు

ఆర్ టి. సి డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ సి శేషగిరిరావు మాట్లాడుతూ రాష్ట్రాలను బట్టి ఈ సంస్థను ప్రోత్సహించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

టి సి ఎస్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ కె ఆర్. రామస్వామి అధ్యక్షత వహించారు

పదిలక్షల వ్యయంతో ఏలూరురోడ్డు అభివృద్ధి

వచ్చే జనవరిలో కార్యక్రమం చేపట్టనున్నట్టు

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ వెంకట్రావు వెల్లడి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 28— ఎట్టణం నడిబొడ్డులో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా వుండి, గోతులతో, రాళ్ళతో ఇటీవల అధ్వాన్నంగా చెడిపోయిన ఏలూరు రోడ్డును ఎదిలక్షల రూపాయల వ్యయంతో రోడ్డు భవనాల శాఖ బాగుచేయనున్నది

మొదటి దశగా విజయాటాకీస్ నుంచి మావివరంలోని ఎడుత్వ కళాశాల వరకు గల రెండు కిలోమీటర్ల రోడును ఆధునికమైన హాట్‌మిక్స్ ఎద్దతిలో వెడల్పుచేయడానికి, కారిదాలలో వెయడానికి రూ ధనాన్ని వ్యయంచేస్తారు

పి డబ్ల్యు. డి శాఖ మంత్రి శ్రీ దేవన మోలు వెంకట్రావు నేటి ఉదయం దుర్గా భవన్ హాలులో శ్రీ ఎం వి రాజగోపాల్ సన్మాన సభకు అధ్యక్షత వహించినపుడు అన్యాదేశంగా ఈ విషయం చెప్పారు

ఈ వ్యయంలో 27 శాతం మునిసిపాలిటీ భరిస్తుంది వాటానికి ఎదిలక్షలిరువాయలనుకూడా మునిసిపాలిటీయే అప్పుగా ఇస్తున్నది. ఈ డబ్బును రోడ్డు భవనాల శాఖ తర్వాత తిరిగి చెల్లిస్తుంది

వర్షాకాలం అయినందున, ఎత్రికం సిద్ధంగా వున్నప్పటికి. ఇప్పుడు రోడ్డు పరమ్మతు చేపట్టడానికి సాధ్యం కాదని జనవరిలో నిరాటంకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మంత్రి చెప్పారు

విజయవాడ ఎట్టణం పారిశుద్ధ్యం ఎరిస్థితిని మెరుగుపరచడంలో ప్రజలు కూడా సహకరించాలని అయిన విజ్ఞప్తి చేశారు. బందరురోడ్డు మరమ్మతు కూడా చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా ఆపం వ్యాప్త

దక్షిణ మధ్య రైల్వే

1-11-1975 నుండి అమలులోనికి వచ్చు కొత్త టైంటేబిలు యొక్క ప్రధాన అంశములు.

I డీసిలైజ్డు చేయబడిన రైళ్ళు

నెం. 9/10 బొంబాయి-మద్రాసు మెయిల్లు

II పెంచబడిన సర్వీసులు

నెం. 159/160 సికింద్రాబాద్-న్యూఢిల్లీ జయంతి జనతా ఎక్స్ప్రెస్‌లు వారము కొకసారి నుంచి వారమునకు రెండుసార్లు నడుపుటను అదనపు ట్రిప్పు మంగళవారములు Ez సికిందరాబాద్ (4-1-1975నుండి మొదలు) మరియు గురువారములు EX హెచ్. నిజాముద్దీన్ (6-11-1975తో మొదలు) నడుపబడును. ఈ రైళ్లు న్యూఢిల్లీకి బదులు హజరత్ నిజాముద్దీన్‌వద్ద బయలుదేరటం మరియు ఎక్కిన్ అవటం జరుగుతుంది.

III కొత్తగా ప్రవేశపెట్టిన రైళ్ళు

రైలు నెంబరు		మధ్య
1.	79/80 ఎక్స్ప్రెస్‌లు	రేణిగుంట-పూరి
2.	504/505 పాసెంజర్లు	నరసాపురం-విజయవాడ
3.	LS 9/ LS 10 పాసెంజర్లు	సామర్లకోట-కాకినాడపోర్టు (3 మాసముల పాటు)
4.	RC 24/25 రైలు కార్లు	మచిలీపట్టణం-గుడివాడ
5.	RC 9/10 రైలు కార్లు	భీమవరం-నిడదవోలు
6.	549/546 వార్నిలు-కం-పాసెంజర్లు	వాడి-రాయచూరు
7.	478 పాసెంజరు	నరసాపురం-భీమవరం జంక్షన్
8.	RC 23 రైలుకారు	రాజమండ్రి-విక్కవోలు

IV రైళ్ళ ప్రయాణం పొడిగింపు

రైలు నెంబరు	వివరము	పొడిగింపబడినది
1.	478 [redacted] భీమవరం-గుంటూరు పాసెంజరు	నరసాపురం వరకు
2.	479 గుడివాడ-భీమవరం పాసెంజరు	నరసాపురం వరకు
3.	419/420 కాకినాడ-ఏలూరు పాసెంజరు	విజయవాడ వరకు
4.	255/256 గుంటూరు-సర్దార్లా పాసెంజర్లు	ద్రోణాచలం వరకు

V. రద్దుచేయబడిన రైళ్ళు

రైలు నెంబరు	వివరము	ఏ ఏ స్టేషన్ల మధ్య రద్దు చేయబడినది
1.	RC 9/10 నర్సాపురం-భీమవరం రైలుకార్లు	పూర్తిగా రద్దు చేయబడినవి
2.	RC 12/13 నర్సాపురం-నిడదవోలు రైలుకార్లు	భీమవరం మరియు నర్సాపురంల మధ్య
3.	RC 15/16 నర్సాపురం-నిడదవోలు రైలుకార్లు	భీమవరం మరియు నర్సాపురంల మధ్య
4.	481/484 నిడదవోలు-గుడివాడ పాసెంజర్లు	గుడివాడ మరియు భీమవరంల మధ్య
5.	421/422 కాకినాడ-తాడేపల్లిగూడెం పాసెంజర్లు	కాకినాడ-రాజమండ్రిల మధ్య
6.	317/318 పూనె-మిరాజ్ పాసెంజర్లు	పూర్తిగా రద్దుచేయబడినవి
7.	425/426 నర్సాపురం-వాల్తేరు పాసెంజర్లు	పూర్తిగా రద్దుచేయబడినవి
8.	79/80 విజయవాడ-రేణిగుంట పాసెంజర్లు	విజయవాడ-రేణిగుంట మరియు రేణిగుంట మరియు 423/424 నెంబర్లు పాసెంజర్లుగా మార్చబడినవి.

VI అభివృద్ధి చేయబడిన రైళ్ళు

రైలు నెంబరు	వివరము	ఏ ఏ స్టేషన్లమధ్య	కోచ్ యొక్క రకము
1. నెంబర్లు 9/10	బొంబాయి-మద్రాసు మెయిల్లు	బొంబాయి మరియు మద్రాసుల మధ్య	ఒక II క్లాసు 3 టైరు స్లీపరు
నెంబర్లు 9/10	బొంబాయి-మద్రాసు మెయిల్లు	బొంబాయి-రేణిగుంటల మధ్య	ఒక II క్లాసు 3 టైరు స్లీపరు
2. నెంబర్లు 11/12	దాదర్-మద్రాసు ఎక్స్ప్రెస్‌లు	దాదర్ మరియు కొచ్చిన్‌ల మధ్య	రెండు II క్లాసు కోచ్‌లు

VII త్రూ మరియు సెక్షనల్ కోచ్‌లు ప్రవేశపెట్టుట

రైలు నెంబరు	టైరు&కోచ్‌ల సంఖ్య	ఏ ఏ స్టేషన్ల మధ్య
1. 325/7 & 3/326	ఒక 2 క్లాసు పాక్షిక 3 టైరు స్లీపరు	పలాసా-హైద్రాబాద్
2. 25/5/32 & 31/6/46	ఒక 2 క్లాసు 3-టైరు స్లీపరు	వాల్తేరు-బొంబాయిల మధ్య
3. 88/27/48 & 47/28/34	ఒక 2 క్లాసు 3-టైరు స్లీపరు	పూనె - వారణాసి మధ్య
4. 17/389 & 94/18	ఒక 2 క్లాసు 3-టైరు స్లీపరు (బైపీక్లీ)	మద్రాసు-జబల్‌పూర్‌ల మధ్య
5. 21/17 & 18/385	ఒక 2 క్లాసు 3-టైరు పాక్షిక స్లీపరు (వారము నకు 5 రోజులు)	హైదరాబాద్-జమ్మూ-తావి మధ్య
6. 79/80 & 495/478	రెండు 2 క్లాసు మరియు ఒక 2 క్లాసు 3-టైరు స్లీపరు	పూరి-నరసాపురంల మధ్య
7. 79/80	ఒక బై కంపోజిట్ 1 & 2 క్లాసు ఒక 2 క్లాసు 3-టైరు స్లీపరు ఒక 2 క్లాసు కోచీ	వాల్తేరు-విజయవాడల మధ్య
8. 79/80	మూడు 2 క్లాసు కోచీలు	విజయవాడ-రేణిగుంటల మధ్య
9. 281/207	ఒక 2 క్లాసు. ఒక బై కంపోజిట్.	
10. 208/282	1 క్లాసు మరియు 2 క్లాసు కోచీలు	మైసూరు-మిరాజ్‌ల మధ్య

VIII ముఖ్యమైన రైళ్ళకు కొత్త హాల్టులు ప్రవేశపెట్టుట

బ్రాడ్‌గేజ్	వివరము	స్టేషన్ల పేరు
1. 13/14	బొంబాయి - మద్రాసు జనతా ఎక్స్ప్రెస్	ఉరులి
2. 1/2	గోల్కొండ ఎక్స్ప్రెస్‌లు	మద్రా
3. 131/132	జయంతి జనతా ఎక్స్ప్రెస్	నెల్లూరు & వరంగల్
4. 83/84	కొల్హాపూర్ - నాగపూర్ మహారాష్ట్ర ఎక్స్ప్రెస్‌లు	జరాండేశ్వర్
5. 307/308	మిరాజ్-బొంబాయి ఎక్స్ప్రెస్‌లు	రహిమత్‌పూర్
6. 83	కొల్హాపూర్ - నాగపూర్ మహారాష్ట్ర ఎక్స్ప్రెస్	సస్వాద్‌రోడ్, అలండీ, అందాలే, షిండ్‌వాలే.
7. 311	పూనె-కొల్హాపూర్ ఎక్స్ప్రెస్‌లు	రాజెవాడి & జజూరి
8. 51/52	మద్రాసు - న్యూఢిల్లీ ఎక్స్ప్రెస్‌లు	చీరాల
మీటరు గేజ్		
1. 98/97	వెంకటాద్రి ఎక్స్ప్రెస్	వనపర్తి రోడ్డు మరియు జడ్చర్ల
2. 562	మన్మాడ్-కాచిగూడ పాసెంజరు	రాయూర్
3. 574	నిజామాబాద్-సికింద్రాబాద్ పాసెంజరు	బోలారం మరియు సికింద్రాబాద్‌ల మధ్య అన్ని స్టేషన్ల వద్ద
4. S-8, S-16 S-33, S-39	లోకల్ పాసెంజర్లు	ఎన్ ఎస్ ఎ. హాల్ట్
5. S-39	లోకల్ పాసెంజర్లు	బద్వేల్
6. S-8 S-19 S-34, S 37 మరియు S-39	లోకల్ పాసెంజర్లు	గుండ్లపోడంపల్లి
నారో గేజ్		
7. 8 KL	పటుడినాడి-లాటూరు పాసెంజరు	చిరకిహిల్

గ్రామాలలో స్టేట్ బ్యాంకి డిపాజిట్లు పెరుగుదల

మెట్రోపాలిటన్ నగరాలలో తగ్గుదల

హైదరాబాద్, అక్టోబరు 28— తన సంవత్సరం మొదటి ఆరు నెలలో స్టేట్ బ్యాంకి తాలూకు గ్రామాలలోని డిపాజిట్లు, పెద్దపట్టణాలు కానట్టి పెద్దప్రాంతాలలోని డిపాజిట్లు, పట్టణాలలోని డిపాజిట్లు పెరగడం, మెట్రోపాలిటన్ నగరాలలో డిపాజిట్లు తగ్గడం జరిగింది ఇది ఆ బ్యాంకి ఇదివరకు ఎన్నడు ఎరుగని అనుభవం అని ఆ బ్యాంకి వర్గాలవారు చెప్పారు.

గ్రామాలు, పట్టణాలవంటి ప్రాంతాలలోని స్టేట్ బ్యాంకి డిపాజిట్లు 50 శాతం పెరుగగా, మెట్రోపాలిటన్ నగరాలలో డిపాజిటు కిందటి సంవత్సరం అదే కాలంతో పోలిస్తే 81 లక్షల రూపాయలు తగ్గాయి.

వ్యవసాయ పరిస్థితులు లాయకీగా వున్న కారణాన గ్రామాలలోనూ, పట్టణాలు కానట్టి పెద్ద పెద్ద గ్రామాలలోను డిపాజిట్లను అధికంగా సేకరించే అవకాశం కలదని దీనినిబట్టి విదితమయిందని అంటున్నారు.

కార్పొరేట్ సంస్థలు, అటానమస్ యూనిట్లు అధిక మొత్తాలను స్టేట్ బ్యాంకి నుంచి తీసుకోవడం హైదరాబాద్‌లోనే అధికంగా వున్న ప్రభుత్వరంగ పరిశ్రమలకు గ్రాంట్లు తక్కువగా లభించడం-మెట్రోపాలిటన్ నగరాలలో డిపాజిట్లు తగ్గడానికి కారణాలు.

ఇదే విధంగా కడచిన సంవత్సరం మొదటి ఆరు నెలలో వ్యక్తుల డిపాజిట్లు మొత్తం 568 లక్షల రూపాయలు కాగా, ఈ సంవత్సరం అవసర వస్తువుల ఒత్తిడి ఎక్కువగా వున్నా, ఇది 666 లక్షలకు పెరిగింది

ఇలా ఈ డిపాజిట్లు పెరిగినప్పటికి, మొత్తం డిపాజిట్లు తొలుత అనుకున్న, దానికంటే సుమారు 600 లక్షల రూపాయలు తగ్గాయి. ఇప్పటికంటే బాగా ఎకిలోయవలసిందిగా స్టేట్ బ్యాంకి కొలభిన్నిటికి ఆదేశాలు వెళ్ళాయి.

ఈ సంవత్సరాంతంలోగా 26 శాఖలను ప్రారంభించాలని స్టేట్ బ్యాంకి సంకల్పించింది. ఆ విధంగా వర్తమాన సంవత్సరంలో 50 కొత్త శాఖలను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని ఈ బ్యాంకి స్థాపిస్తుంది. వీటిలో అయిదువ్యవసాయాభివృద్ధి శాఖలు. వీటిని కొప్పూడు, అనంకి శ్రీకాకుళం, గోవిందరావుపేట, శాంతి నగర్‌లలో ఏర్పాటుచేస్తారు. వీటిలో కలిసి ఎక్కువ గోదావరి, మెదక్ జిల్లాలు తప్ప మిగతా అన్ని జిల్లాలలోను మొత్తం 19 వ్యవసాయాభివృద్ధి శాఖలను స్టేట్ బ్యాంకి ఏర్పాటుచేసినట్లుకాగలదు.

రైల్వే ఉద్యోగుల అప్‌గ్రేడేషన్

శ్రీ ఆనందం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— రైల్వేలలోని 3, 4వ తరగతి ఉద్యోగులను అప్‌గ్రేడ్ చేయాలని భారతీయ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ టి.వి. ఆనందం మొన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఆనందం పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, అప్‌గ్రేడ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 12.5 కోట్ల మొత్తాలు కేటాయించింది. కాని, ఉద్యోగుల అప్‌గ్రేడేషన్ ఇంతవరకు జరగలేదని అన్నారు. దీనివల్ల సుమారు రెండు లక్షల మంది మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగులు లాభపడితారని ఆయన వివరించారు.

ప్రస్తుతం మొత్తం రైల్వే ఉద్యోగులలో ఒకలక్ష 70 వేల మంది రోజు 12 గంటలు పనిచేస్తున్నారని. వీరికి ఓవర్‌టైమ్ తగ్గించడానికి, రోజు 8 గంటలు మాత్రమే పని చేయడానికి వీలుగా అదనంగా 20 వేల మందికి ఉద్యోగావకాశాలు ఇవ్వాలని శ్రీ ఆనందం సూచించారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన సదస్సు వంటి సదస్సు ఇక్కడ నవంబరు 27 వ నుంచి మూడురోజులపాటు జరుగుతుందని ఆయన తెలియజేశారు. సదస్సులో "అత్యయిక స్థితిలో రైల్వే ఉద్యోగుల పాత్ర" అన్న అంశంపై చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారు.

బోనస్ విషయం శ్రీ ఆనందం ప్రస్తావిస్తూ, బోనస్ రేటుకు ఉత్పత్తి రేటుతో సంబంధం కల్పించాలని అన్నారు. దీనివల్ల కార్మిక లోకానికంతా లాభం చేకూరుతుందని, రైల్వే ఉద్యోగులకు కూడా బోనస్ వర్తింపచేయాలని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీలో 19మంది మార్క్సిస్టుల చేరిక

హైదరాబాద్, అక్టోబరు 28— నల్లగొండ జిల్లాలోని వెలమకన్నె గ్రామానికి చెందిన 19 మంది మార్క్సిస్టులు తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామాచేసి భారత కమ్యూనిస్టుపార్టీలో చేరడానికి నిశ్చయించినట్టు ఆ పార్టి కార్యాలయం నిన్న ప్రకటించింది.

IX రద్దుచేయబడిన హాల్టులు

బ్రాడ్‌గేజ్ రైలు నెం	వివరము	స్టేషన్ల పేరు
1. 311/312	పూనె-మిరాజ్ ఎక్స్ప్రెస్‌లు	జరాండేశ్వర్
2. 544	వాడి-ధోండ్ పాసెంజరు	వాకవ్
3 75	విజయవాడ-వాల్తేరు పాసెంజరు	మల్లవరం
మీటరు గేజ్		
1. 229/230	గుంతకల్-హుబ్లీ పాసెంజర్లు	బంటనహాల్, బేవినహాల్, విరాపూర్, హగరి, కుడాటిని, కొలగల్లు కుసుగల్.
2. 230	హుబ్లీ-గుంతకల్ పాసెంజరు	హన్నవూర్, బళ్ళారి కాన్ట్, కరిగనూరు.
3. S-5, S-21	లోకల్ పాసెంజర్లు	ఎన్. పి. ఎ. హాల్ట్
నారో గేజ్		
1. 16 KB	కుర్దువాడి-బర్సీటౌన్ మిక్స్‌డ్ పాసెంజరు	చిరకిహిల్

X. కొత్త కనెక్షన్ల ఏర్పాటు.

1 మన్మాడ్‌వద్ద నెం. 5Dn పంజాబ్ మెయిల్‌తో నెం 552 అజంతా ఎక్స్ప్రెస్.
2. సికింద్రాబాద్‌వద్ద నెం. 5 కృష్ణా ఎక్స్ప్రెస్‌తో నెం. 561 అజంతా ఎక్స్ప్రెస్
3. హాస్పేట వద్ద నెం. 249 హాస్పేట-కొత్తూరు మిక్స్‌డ్ ట్రెయిన్‌తో నెం. 229 గుంతకల్-హుబ్లీ ప్యాసింజరు
4. సామర్లకోట వద్ద 46 ఈస్టు కోస్టు ఎక్స్ప్రెస్‌తో LS 9/ LS 10 సామర్లకోట-కాకినాడ ప్యాసింజర్లు
5 ద్రోణాచలం వద్ద నెం. 98/97 వెంకటాద్రి ఎక్స్ప్రెస్‌తో నెం. 255/256 గుంటూరు-ద్రోణాచలం ప్యాసింజర్లు
6. భీమవరం వద్ద నెం. 80 రేణిగుంట-పూరి ఎక్స్ప్రెస్‌తో నెం. 478 నర్సాపురం-భీమవరం ప్యాసింజరు

XI ట్రెయిన్ సర్వీసుల పద్ధతిలో మార్పు

1. ఎప్పుడు వున్న ట్రెయిన్ నెం. 397/398 కాజీపేట-విజయవాడ పాసింజర్లు మరియు 75/76 విజయవాడ-వాల్తేరు పాసింజర్లు కలుపుట ద్వారా కాజీపేట వాల్తేరుల మధ్య త్రూ ట్రెయిన్ సర్వీసు ఏర్పాటు చేయుట.
2. నెంబర్లు 582/581 కాచిగూడ-ఖాండవా పాసెంజర్లు మరియు నెంబర్లు 69/70 ఖాండవా-అజ్మీరు పాసెంజర్లు కలుపుట ద్వారా కాచిగూడ మరియు అజ్మీరుల మధ్య ఒక త్రూ ట్రెయిన్ సర్వీసు ఏర్పాటుచేయుట

XII రైళ్ళ వేగం హెచ్చింపు

44 రైళ్ళు 5 నుంచి 90నిమిషాల వరకు వేగం హెచ్చింపబడినవి ముఖ్యమైన రైళ్లు దిగువ ఇవ్వబడినవి.

రైలు నెంబరు	వివరము	వేగము హెచ్చింపబడిన నిమిషాలు
1. 9	బొంబాయి-మద్రాసు మెయిల్	20
2. 14	మద్రాసు-బొంబాయి జనతా ఎక్స్ప్రెస్	20
3. 10	మద్రాసు-బొంబాయి మెయిల్	50
4 89	బొకారో-మద్రాసు ఎక్స్ప్రెస్	20
5. 132	జయంతి-జనతా ఎక్స్ప్రెస్	90
6. 73	తిరుపతి ఈస్టు-కాకినాడ పాసెంజరు	85
7 75	విజయవాడ-వాల్తేరు పాసెంజరు	90
8. 330	రాయచూర్-సికింద్రాబాద్ పాసెంజరు	90
మీటర్ గేజ్		
1. 229	గుంతకల్-హుబ్లీ పాసెంజరు	25
2. 230	హుబ్లీ-గుంతకల్ పాసెంజరు	50

ఇతర వివరాలకు స్టేషనులలో అమ్మకమునకు పెట్టబడిన దక్షిణ మధ్య రైల్వే యొక్క నెం. 16 ఎర్లీక్ టైంటేబిల్సు లేదా స్టేషన్‌లో ప్రదర్శింపబడిన షీట్ టైం టేబిల్సు దయచేసి చూడవచ్చును. లేదా స్టేషన్ మాస్టర్లను సంప్రతింపవచ్చును.

చీఫ్ సూపరింటెండెంట్,
సికిందరాబాద్

PUB 335/75-76

న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన "పంసదీయ సౌధ"ను ప్రధాని ఇందిరా గాంధి లోకసభ స్పీకర్ శ్రీ ధిల్లాన్‌తో కలిసితిలకిస్తున్నప్పటి ఫొటో

సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటు ఆవశ్యకత

కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28— సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను దేశంలో నెలకొల్పవలసిన అవసరంవుందని ఎనర్జీ శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న ఇక్కడ చెప్పారు

మూడు వారాలపాటు విదేశాలలో పర్యటించి వచ్చిన తరువాత విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఆయన ఈ విషయం చెప్పారు. భారీవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటుచేసుకున్న దేశాలు, ప్రారంభంలో ఎదురైన ఇబ్బందులన్నింటిని అధిగమించి ముందుకు పోతున్నాయని శ్రీ పంత్ తెలియజేశారు. పెద్ద సైజు కేంద్రాలను ఏర్పాటు చేయటం అదేశాలలో ఒక పద్ధతిగా మారిందని ఆయన అన్నారు.

సాంకేతిక రంగంలో సాధించిన ఈ పురోగతిని భారతదేశం అలక్ష్యం చేయలేదని. భారీ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి వుంటుందని, అయితే బాలారిష్టాలు అధిగమించిన బాటి ప్రాతిపదికపై మాత్రమే కేంద్రం సైజును ఎన్నికచేయవలసి వుంటుందని శ్రీ పంత్ స్పష్టం చేశారు.

ఆ యూనిట్లను మనం ఉత్పత్తి చేస్తే, వర్తమాన దేశాలకు వాటిని ఎగుమతిచేసే విషయం ఆలోచించవచ్చునని ఆయన అన్నారు

"లాంగ్ వాల్ మైనింగ్"

కొంతకాలం క్రితం బ్రిటిష్ బొగ్గు వ్యవహారాల కమిషన్ సిఫారసుచేసిన "లాంగ్ వాల్ మైనింగ్" పద్ధతివల్ల కలిగేలాభాలను ఎన్నికచేసిన కొద్దికేంద్రాలలో తమ మంత్రిత్వశాఖ పరిశీలిస్తుందని శ్రీ పంత్ తెలియజేశారు.

ఈ విషయం గురించి ఇంగ్లండ్‌లో జాతీయ బొగ్గు బోర్డు అధికారులతోను, బొగ్గు త్రవ్వకం యంత్రాల ఉత్పత్తి దారులతోను చర్చలు జరిపినట్టు ఆయన తెలియజేశారు

బొగ్గు గనుల రంగంలో పోలెండు, సోవియేట్ యూనియన్‌లతో ఇప్పుడు ఒప్పందాలు వున్నాయని, మరింత పరిశీలనకు ఎక్కువ జర్మనీ, ఇంగ్లండ్ పోలెండ్ దేశాలను బొగ్గుశాఖ కార్యదర్శి శ్రీ కె. కె చారి సందర్శించనున్నారని ఆయన చెప్పారు.

బ్రిటన్, ఎక్కువ జర్మనీలకు చెందిన నిపుణులు జనవరిలో జరిగే గోష్ఠిలో పాల్గొనటానికి న్యూఢిల్లీ వస్తున్నారని శ్రీ పంత్ తెలియజేశారు.

నాలుగు ఎక్కువ అఫ్రికా దేశాలు దహోమే, గాంబియా బోగో, సీమెర్రెలియోనెలనుకూడా శ్రీ పంత్ సందర్శించారు ఈ విషయంపై కేశవానందభారతి

"ఆహార ధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి"

మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 28— వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ సంఘం నిర్ణయించిన కనీస ధరలకంటే ఆహార ధాన్యాల ధరలు బాగాపడిపోయాయని మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో ఒక తీర్మానంలో తెలియజేసింది

మూడు రోజులపాటు జరిగి గత 24 వ తేదీతో ముగిసిన పొలిట్ బ్యూరో సమావేశం ఆమోదించిన తీర్మానాలను నిన్న ఎత్రికలకు విడుదల చేశారు. ఆ సంస్థ నిర్ణయించిన కనీస ధరలు వాణిజ్య పంటలు పండించే రైతులకు గిట్టుబాటు అయినవి కావని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు

ఈ ధరల తగుదల పారిశ్రామిక వస్తువుల ధరలలో కానరానందున, పినియోగదారులకు ఇందువల్ల ప్రయోజనంలేదని ఆ తీర్మానంలో తెలియజేశారు

సుప్రీమ్‌కోర్టులో హాజరుకు కాశ్మీర్ మంత్రి నిర్ణయం

రాజ్యాంగ సవరణకు పార్లమెంటు అధికారం సమస్యపై వాదించడానికై

శ్రీనగర్, అక్టోబర్ 28 — రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఏ మేరకు వున్నదన్న సమస్యపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం తెలియజేయడానికి స్వయంగా హాజరై న్యాయ చరిత్రలో ఒక సంప్రదాయాన్ని నెలకొల్పాలని జమ్మూ - కాశ్మీర్ న్యాయశాఖ మంత్రి శ్రీ డి. డి. రాహూర్ నిర్ణయించుకున్నారు

ఈ విషయంపై కేశవానందభారతి కేసులోను, బ్యాంకుల జాతీయీకరణ కేసులోను జరిగిన నిర్ణయాల సందర్భంగా నవంబరు 10 వ తేదీ మంచి వ్రారంభ మయ్యే వివరణలో తమ వాదనలు తెలియచేయ వలసిందిని సుప్రీమ్‌కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసింది

అడ్వొకేట్ జనరల్ తో డ్రాఫ్టు తో రాష్ట్ర ప్రభుత్వపు అభిప్రాయాన్ని తెలియజేయడానికి తానే స్వయంగా హాజరు అవుతానని శ్రీ రాహూర్ యు. ఎస్ ఐ విలేకరికి తెలియచేశారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు శ్రీ రాహూర్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు షేక్ అబ్దుల్లా మంత్రివర్గంలో ఆర్థిక, న్యాయశాఖ మంత్రిగా పనిచేయడానికి అంగీకరించి ఆయన రాజీనామా యచ్చారు అ విధంగా చేయడంద్వారా, న్యాయమూర్తి పదవి నుంచి సరాసరి మంత్రిగా రావడంద్వారా, ఒక సంప్రదాయాన్ని నెలకొల్పారు

కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్ గోఖలే మాజీ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. సి. దాగ్లాలు బొంబాయి హైకోర్టులో పనిచేశారు. కాని వారు మంత్రులు కావడానికి మధ్యలో కొంత వ్యవధి వున్నది

లోగడ చేసిన నిర్ణయాలను సమీక్షించాలని సుప్రీం కోర్టు ప్రతిపాదనను విన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని, అడ్వొకేట్ జనరల్‌ద్వారా కాకుండా, స్వయంగా తెలియజేయాలని నిర్ణయించుకున్నట్లు శ్రీ రాహూర్ చెప్పారు

ఆయన నిర్ణయం కొందరికి కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది ఒక విషయం గురించి వాదించడానికి న్యాయ శాఖ మంత్రి కోర్టుకు ఇంతకుముందెప్పుడు వెళ్ళలేదన్న విషయాన్ని ఆయనకు గుర్తు చేయడం జరిగింది

ఆ వాదన ఆయనకు నచ్చలేదు న్యాయరీత్యా సరియైన క్రమమైనది అయినప్పుడు కొత్తదేని ఎందుకు చేయకూడదో కారణం కనిపించదని శ్రీ రాహూర్ అన్నారు

ఆ విషయం ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాకు తెలియచేయగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరు కావడానికి ఆయన అంగీకరించినట్టు శ్రీ రాహూర్ తెలియజేశారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలుకుప్రజలతోడ్పాటు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా విజ్ఞప్తి

గౌహతి, అక్టోబరు 28 — ప్రధాని 20 అంశాల ఆర్థికకార్యక్రమం ఆర్థిక, సాంఘికన్యాయం ప్రాతిపదికపై సమసమాజం ఏర్పాటుకు దీర్ఘకాలంగా సాగే పోరాటానికి ప్రారంభమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బారువా మొన్న ఇక్కడ చెప్పారు

29 అంశాల కార్యక్రమం దీర్ఘకాలంగావున్న దానిసత్వంనుంచి సామాన్యుని విముక్తి చేయడానికి. స్వాతంత్ర్యంవల్ల లభించిన ఆర్థిక ప్రయోజనాలు సామాన్యునికి లభించేట్టు చేయడానికి ఉద్దేశించినట్టిదని అయన చెప్పారు.

అస్సామ్ ప్రదేశ్ కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి సమర్థనగా సంయుక్తంగా ఏర్పాటుచేసిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ బారువా ఈ విషయం చెప్పారు

శ్రీ రాజేశ్వరరావు

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు సభలో ప్రసంగిస్తూ దేశంలో శాంతి కాపాడడానికి, ఆర్థికాభివృద్ధికి ప్రధాన మంత్రి విధానాలకు బలపరచవలసిందని కోరారు.

మద్రాసులో భారీ వర్షాలు

మద్రాసు, అక్టోబరు 28— తమిళనాడులో గత 24 గంటలలో, ఈశాన్య ఋతుపవనాలు ఉధృతంగా వున్నట్టు వాతావరణ పరిశోధన కేంద్రం ఇక్కడ తెలియజేసింది.

మద్రాసు నగరం, చుట్టుపట్ల మొన్న రాత్రంతా భారీవర్షం పడిన తరువాత నేటి ఉదయం కొద్దిసేపు మబ్బుతం ఎండి కన్పించింది అప్పటినుంచి తిరిగి ఒక్కొక్కప్పుడు భారీవర్షంతో సహా అప్పుడప్పుడు వర్షం పడుతున్నది

నిన్న ఉదయం 5-30 గంటలతో అంతమైన 24 గంటలలో 213 మిల్లీమీటర్ల వర్షం పడింది

పాట్నా అక్టోబర్ 28— గత మార్చిలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ రే పై జరిగిన హత్యాప్రయత్నం కేసులో నిందితులలో ఒకడైన విక్రమ్‌ను నిన్న పోలీసులు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ సిన్హా ఎదుట హాజరుపరచారు నిన్న కోర్టులో విక్రమ్ వాంగ్మూలాన్ని రహస్యంగా రికార్డు చేశారు.

సౌరాష్ట్రలో తుపానువల్ల 75 కోట్ల ఆస్తి నష్టం

గాంధినగర్, అక్టోబరు 28— సౌరాష్ట్ర కోస్తా ప్రాంతంలో గత వారంలో వచ్చిన తుపానువల్ల సంభవించిన నష్టం 75కోట్ల రూపాయలవరకు వుంటుందని అంచనా వేసినట్టు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నిన్న ఇక్కడ చెప్పారు.

తుపానుకుగురైన ప్రాంతాలలో పర్యటించివచ్చిన శ్రీ పటేల్ విలేకరులతో మాట్లాడుతూ, తుపానుకు ఎంతమంది చనిపోయింది పూర్తి వివరాలు లభ్యం కాలేదని, కాని, ఆ ప్రాంతంలో పరిశ్రమలు దెబ్బతిన్నాయని చెప్పారు

విద్యుచ్ఛక్తి నష్టంయి పునరుద్ధరణకు కృషి జరుగుతున్నదని. అనేక ప్రాంతాలలో నష్టంయి పునరుద్ధరణ జరిగిందని ముఖ్యమంత్రి తెలియజేశారు. వేలాది మంది కార్మికులకు పనిలేకుండా పోయినందున పరిశ్రమల పునరుద్ధరణకు అన్ని ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల పునరుద్ధరణకు ఉదారపరతులపై దీర్ఘకాల ఋణాలు ఇవ్వవలసిందని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని శ్రీ పటేల్ చెప్పారు.

కొయ్య లాంచి ధ్వంసం

రాజకోట, అక్టోబరు 28—గత బుధవారంనాడు వచ్చిన తుపానుకు నవలాఖి కోస్తాలో కొయ్యలాంచి ఒకటి పూర్తిగా ముక్కలై పోయింది. అయిదు నావలు సముద్రంలో మునిగిపోయాయని నిన్న ఇక్కడకు అందిన అధికార వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఆరుగురు సభ్యులుగల కుటుంబం సజీవసమాధి

గాంధినగర్, అక్టోబర్ 28—జామ్‌నగర్‌లో ఆరుగురు సభ్యులుగల ఒక కుటుంబం పొరుగుఇంటి వరండాలో తలదాచుకోగా తుపానుకు వారంతా సజీవసమాధి అయ్యారని ముఖ్యమంత్రి శ్రీ పటేల్ చెప్పారు.

తుపానుకు తమ ఇల్లు కొట్టుకుపోగా, వారు పొరుగునవున్న ఎత్కాలివనంలోకి వెళ్ళారు. కాని అది కూడా కూలిపోవడంతో వారంతా సజీవసమాధి అయ్యారు.

మూడుకోట్ల విలువగల గోధుమ, ఎరువులు ధ్వంసం

రాజకోట, అక్టోబరు 28— రాజకోట జిల్లాలో నవలాఖి రేవులో నిల్వవున్న దిగుమతి చేసుకున్న మూడుకోట్ల రూపాయలు విలువగల గోధుమలు, ఎరువులు గత వారంలో వచ్చిన తుపానువల్ల ధ్వంసమైపోయినట్టు రాజకోట జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసరు ఎ. కె. వర్దాన్ నిన్న ఇక్కడ

రామగుండంలో పెక్కు చిన్న పరిశ్రమల ఏర్పాటు

సిరిసిల్లలో మంత్రి శ్రీ అంజయ్య వెల్లడి

కరీంనగర్, అక్టోబరు 28— సిరిసిల్ల నందాయతీవారు మొన్న చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య రామగుండం వద్దనున్న ఎరువుల కర్మాగారంచుట్టూ పెక్కు చిన్నపరిశ్రమలను ఏర్పాటుచేయి దానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ పరిశ్రమలవల్ల పెద్దమందికి ఉపాధి లభించగలదని తెలిపాడు.

శాసనసభ్యులు శ్రీ జె. నరసింగరావు సభకు అధ్యక్షత వహించారు.

పెద్దపల్లి బి. టి. బి. లోని పీడను పెంచుతున్నట్టుకూడా మంత్రి వెల్లడించాడు.

సర్పంచ్ శ్రీ రుద్ర శంకరయ్య ముఖ్యతికి సన్మానపత్రాన్నిసమర్పించారు.

పార్టీ పెంటు సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు ప్రధాని 20 సూత్రాల ఆర్థికపథకాన్ని వివరించారు.

శాసనసభ్యులు శ్రీ జి. భూపతి నివేశనస్థలాల మంజూరీలోవున్న జటిల్యమైన 'ప్రొసీజర్'ను తగ్గించవలసిన కోరారు.

కరీంనగర్ జిల్లా ఎరిపట్ల ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి, వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ వి. హెచ్. భగవంతరావు ప్రభృతులు కూడా సభలో మాట్లాడారు శ్రీ కొండా శంకరయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కార్మికుల సదస్సు

సిరిసిల్లలోని సహకార విద్యుచ్ఛక్తి సరఫరా సంఘం కార్మికుల సదస్సులో మంత్రి శ్రీ అంజయ్య మాట్లాడుతూ జిల్లాలో పెక్కు పరిశ్రమలను స్థాపించే అవకాశం వున్నది కనుక యాజమాన్యం, కార్మికవర్గం పరస్పర సంచి సంబంధాలు వుండవలెనని తెలిపాడు.

శాసనసభ్యులు శ్రీ జె.నరసింగరావు, సదస్సుకు అధ్యక్షతవహించారు. శాసన సభ్యులు శ్రీ జి భూపతి సదస్సు సమర్పణంచేశారు.

కార్మికుల వేతన సంఘం అధ్యక్షులు శ్రీ శేషగిరిరావు కార్మికనాయకులు శ్రీ కె. ఎం. ఖాన్ పార్లమెంటు సభ్యులు ఎం. సత్యనారాయణరావు, వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ వి.హెచ్. భగవంతరావు శాసనసభ్యుడు శ్రీ జె. నరసింగరావు శ్రీ ఎం. జలపతిరావు ప్రభృతులు సదస్సులో ప్రసంగించారు.

భద్రాచలం సహకార కేంద్ర బ్యాంకికి రాష్ట్ర అవార్డు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం అక్టోబరు 28— భద్రాచలం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రాష్ట్ర స్థాయిలో ఎ తరగతి స్థానం ఆక్రమించడమే కాక ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ద్వారా రాష్ట్ర అవార్డు పొందినట్టు బ్యాంకు కార్యదర్శి శ్రీ టి. గంగారావు ఇక్కడి ఆంధ్రజ్యోతి విలేకరికి తెలియజేశారు.

ఈ ప్రాంతంలో 72 సర్వీస్ సొసైటీలు నడుస్తున్నాయని, వాటి ద్వారా రైతులకు స్వల్ప కాలిక మధ్యకాలిక ఎరువుల సౌకర్యాలు కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ బ్యాంకు భద్రాచలం డివిజన్‌లో 75 లక్షల రూపాయల మేరకు డిపాజిట్లను సేకరించింది. ఈ జిల్లాలో చాలా వరకు వ్యవసాయదార్లు సుంచే వచ్చినవే నని శ్రీ గంగారావు అన్నారు.

ఈ సంస్థ అధికారులు, ఉద్యోగులు గ్రామీణులలో బ్యాంకింగ్ లావాదేవీల ఎల్లవేళలా అనుక్షణం పెంపొందించేయడంతో పాటు వాటినుంచి 4250 డిపాజిట్లను సేకరించారని ఆయన చెప్పారు.

భద్రాచలం సహకార కేంద్ర బ్యాంకి చిన్న వ్యాపారస్థులకు ఆర్థికంగా ఇబ్బందులకు లోనవుతున్న వర్తకులకు 60 వేల రూపాయల మేరకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాలు కల్పించి వారికి సహాయం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ సంవత్సరంలో ఇంతవరకు వ్యవసాయదార్లకు బ్యాంకి 80 లక్షల రూపాయల మేరకు అడ్వాన్సు ఋణాలు ఇచ్చిందని, చిన్న గిరిజన తెగల రైతులకు 55 లక్షల రూపాయల మొత్తం పెట్టుబడి పెట్టిందని, సొసైటీలలో 22,858 మంది రైతులు సభ్యులుగా వున్నారని ఆయన చెప్పారు.

భద్రాచలం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి కొనవరలలో బ్యాంకికాళ ప్రారంభించడం జరిగిందని, మారూర్ తాలూకా చర్లలో మరొక బ్యాంకికాళ ప్రారంభించే యోచన వున్నదని భద్రాచలం డివిజన్‌లోని రైతుల ఆర్థిక అవసరాలను గమనించడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన చెప్పారు. 26 గిరిజన సర్వీసు కోఆపరేటివ్ సొసైటీలు ఎనిచేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

రైతులను సర్వీసు కోఆపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా చేర్చి వారి వ్యవసాయ అవసరాలను గమనించడానికి వారికి ఆర్థికంగా తోడ్పడడానికి బ్యాంకి సర్వసన్నద్ధమై వున్నట్టు శ్రీ గంగారావు తెలియజేశారు.

తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా అక్టోబరు 27వ తేదీన తన 68వ జన్మదిన వేడుకలను ప్రశాంతంగా జరుపుకున్నట్టు ముద్రాసు వార్త.

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు లయన్స్ క్లబ్ వారు ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహించిన సందర్భంలో డాక్టర్ పి. రంగారెడ్డిని క్లబ్ అధ్యక్షులు శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు సన్మానిస్తున్న దృశ్యాన్ని ఫొటోలో ఎడమవైపున, శిబిరంలో క్యూలో నిలబడివున్న స్త్రీలను కుడివైపున చూడవచ్చు.

తణుకులో 611 మందికి కంటి ఆపరేషన్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, అక్టోబరు 28 — తణుకు లయన్స్‌క్లబ్ నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో 6115 మంది పురుషులను, 7208 మంది స్త్రీలను పరీక్షించగా, 611 మందికి శస్త్రచికిత్స చేశారు.

అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్. శ్రీ డాక్టర్ పి. శేషారెడ్డి ఆధ్వర్యాన డాక్టర్లు పి. రంగారెడ్డి, హనుమంతరావు, గోపాలకృష్ణ, జియా మహమ్మద్, వెంకటేశ్వరరావులు రోగులను పరీక్షించి చికిత్స చేశారు. 17వ తేదీ ఉదయం కురుస్తోతగా వర్షం పడుతుండగా డాక్టర్ల బృందం జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో వైద్య పరీక్షలతో పనిచేశారు. వారికి శ్రీ లయన్సు సభ్యులు శిబిర నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సంగం స్వాగతం చెప్పారు.

శస్త్రచికిత్స చేసిన 611 మందిని శిబిరంలోనే పుంచారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికి డాక్టర్లు ఎ చక్కటి భోజనపు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లన్నింటిని శ్రీ అజ్జరపు సుబ్బారావు స్వయంగా చేశారు.

"ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని విరివిగా ప్రచారం చేయండి"

తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు-ప్రత్యేక సమావేశంలో మంత్రి శ్రీ బత్తిన విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 28—ఎంపాయతీరాజ్ రజతోత్సవాలు జయప్రదంచేయవలసిందిగా రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధికారులకు, అధికారులకు విజ్ఞప్తిచేశారు.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ, రజతోత్సవాల సందర్భంలో మంచినీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగలరని వెల్లడించారు.

ఆ ప్రాంతంలో మంచినీటికోసం ప్రజలు పెక్కు ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన అన్నారు.

సెప్టెంబర్ 1 నుంచి 19వ తేదీవరకు అధికారులు, అనధికారులు ప్రధాని 20 అంశాల కార్యక్రమం గురించి ప్రజలలో విరివిగా ప్రచారంచేయాలని శ్రీ బత్తిన సుబ్బారావు విజ్ఞప్తిచేశారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ ప్రసంగం

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వ అభ్యుదయకర కార్యక్రమాలను అమలుజరపడంలో తూర్పు గోదావరి జిల్లా అగ్రగామిగా వున్నదని అన్నారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ పంచాయతీరాజ్ రజతోత్సవాలలో జిల్లాలో ఆరు బారికోన్నత వారశాలలను తెరవగలమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంలో మహిళా లెజిస్లేటర్లను, సమితుల అధ్యక్షరాండ్రను సన్మానించనున్నట్టు కూడా ఆయన చెప్పారు.

ప్రాథమిక విద్యకు 22 లక్షల రూపాయలను, హరిజన సంక్షేమానికి ఆరు లక్షలు, మహిళా సంక్షేమానికి మూడు లక్షల విధులను కనీసం ఈ రజతోత్సవాల సందర్భంలోనైనా ప్రభుత్వం విడుదల చేసేటట్టు చూడాలని శ్రీ సత్యనారాయణరావు మంత్రి విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలో ధాన్యం నిల్వల విడుదలకు చర్యలు

శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ, గ్రామాలలో రైతులవద్దవున్న ధాన్యం నిల్వల విడుదల అయ్యేటట్టు చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ధాన్యానికి కనీస ధర ఇప్పించి రైతులను ఈ దుర్భర పరిస్థితినుంచి కాపాడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శాసనసభ్యుడు శ్రీ చేరుకుపాడి వెంకటరత్నం మాట్లాడుతూ పంచాయతీరాజ్ రజతోత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులను సమితులకు పంచాయతీలకు సమకూర్చాలని కోరారు.

ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో జిల్లాలో ఒక ప్రసూతి కేంద్రం, ఉద్యోగినులకు హాస్టల్ నిర్మించాలని శ్రీమతి ఎస్. విజయలక్ష్మి ఎం/ఎల్.ఎ విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలలో ఆసక్తి చూపుతున్న జిల్లా కలెక్టరును బదిలీ చేయించడానికి కొంతమంది స్వార్థపరులు యత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు ఎస్. ఆర్. వి.వి. కృష్ణంరాజు, ఎంతం పద్మనాభం, ఎస్. వి. సోమరాజు ప్రభృతులు కూడా ప్రసంగించారు.

జిల్లా రెవిన్యూ అధికారి, కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ ఎం.వి. ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రైతులనుంచి ధాన్యం నిల్వల విడుదలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ గైకొంటుందని. ఇప్పటివరకుమూడువేలటన్నుల ధాన్యాన్ని రైతులనుంచి సేకరించామని తెలియజేశారు. రైతులనుంచి ధాన్యం సేకరణకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంలో జిల్లాలో పదివేలమంది పేదలకు ఇళ్ళస్థలాలు పంపిణీచేయనున్నట్టు కూడా శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్ ప్రకటించారు.

కడప జిల్లాలో 15 వేల మందికి ఇళ్ళ స్థలాలు

నవంబర్ 19వ తేదీన పంపిణీకి ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, అక్టోబరు 28 — ప్రధాని ఇందిరా గాంధీ జన్మదినమైన నవంబర్ 19వ తేదీన జిల్లాలో 15 వేల మంది పేదలకు ఇళ్ళస్థలాలను, వెయ్యి మందికి ప్రభుత్వ బండలు రూపులను పట్టాలను ఇవ్వడానికి జిల్లాకలెక్టర్ శ్రీ సి. ఎల్. పంచపకేశి ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో రవయిత్రులను, సంఘ సేవకులను సన్మానించడానికికూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

బలహీనవర్గాలకోసం భూమి అభివృద్ధి పథకానికి, రాయచోటిలో మార్కెట్ యార్డుకు, కొత్త హరిజనవాడలలో వీధి దీపాలకుకూడా ప్రారంభోత్సవాలు జరుగుతాయి.

జిల్లా గ్రంథాలయ సంస్థ భవనాల నిర్మాణానికికూడా శంకుస్థాపన జరుగుతుంది.

పంచాయతీరాజ్ రజతోత్సవాలు, అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల సందర్భంలో జిల్లాలో పెక్కు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతారు.

చిత్తూరు జిల్లాలో ఆహార వస్తువుల ధరలు 30 శాతం తగ్గింపు

వర్తకుల నిర్ణయం

చిత్తూరు, అక్టోబరు 28— ఇటీవల ఇక్కడి మునిసిపల్ ఆఫీసులో జరిగిన వర్తకుల సమావేశంలో చిత్తూరు కలెక్టరు ఆహారవస్తువుల ధరల తగ్గింపును ఇచ్చిన ఆదేశాలను పురస్కరించుకొని వస్తువుల ధరలను 30శాతం తగ్గించడానికి వర్తకులు నిశ్చయించారు. దీని దృష్ట్యా జిల్లాలో గోధుమల కిలో ధర తగ్గింది. తీపి కొత్తగా పట్టు గత 25వ తేదీ నుంచి అమలులోకి వచ్చినట్టు జిల్లా అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

పెన్నార్, కుందు, పాపాఘ్ని నదులకు తిరిగి వరదలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, అక్టోబర్ 28— కడచిన రెండు రోజులుగా కుండపోతగా వర్షం పడడంతో పెన్నార్, కుందు, పాపాఘ్ని నదులకు మరొకసారి వరదలు వచ్చాయి.

కడపనుంచి నెల్లూరు, విజయవాడ, తిరుపతి, జమ్మలమడుగు, పులివెందుల, అనంతపురం పట్టణాల ఉప్పుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

ప్రస్తుతం కడపనుంచి హైదరాబాద్, చిత్తూరులకు బస్సులు నడుస్తున్నాయి కానీ మరికొన్ని వాగులు పొంగినప్పటికీ పోటీకికూడా అంతరాయం కలగవచ్చునని అనుకుంటున్నారు.

పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, చిత్తేర్, కడప తాయాకోలు దీపులవలె మారాయి.

తిరుపతిలో "రెడీమేడ్" చేనేత దుస్తుల ఉత్పత్తి కేంద్రం

చిత్తూరు, అక్టోబరు 28 — నిరుద్యోగులుగా వున్న దర్జీ ఎనివారికి ఉద్యోగ సౌకర్యాలు కల్పించడమనికై తిరుపతిలో చేనేత రకాల రెడీమేడ్ దుస్తులను తయారుచేసే కేంద్రాన్ని నెలకొల్పాడు. ఈ కేంద్రంలో దుస్తులు కుట్టేపనికి నిరుద్యోగులయిన 40మంది దర్జీ ఎనివారు నియుక్తులయ్యారు. నేత ఎనివారికోసం పుత్తూరులో వ్యయం ఉపాధి కల్పన పథకంకింద వార్పింగ్, సైజింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తున్నారు.

విశాఖ రేవులో అభివృద్ధి పనులకు 65 లక్షలు

—కేంద్రం మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, అక్టోబరు 28— విశాఖ పోర్టుట్రస్టు డాక్‌యార్డ్ ఇన్నర్ హార్బర్‌లో షెడ్డు నిర్మాణానికి కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వశాఖ 40 లక్షల రూపాయల మంజూరుచేసింది. డాక్‌యార్డ్‌లో క్రేన్ల సంఖ్య పెంచడానికి 16 లక్షల రూపాయలుకూడా మంజూరుచేయడం జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి.

పోర్టుట్రస్ట్ కాలనీలో డిస్పెన్సరీ నిర్మాణానికి 1.13 లక్షల రూపాయలు మంజూరుచేశారు. సుమారు నాలుగువేల మంది కార్మికులు ఈ కాలనీలో నివసిస్తున్నారు.

ఇన్నరీ హార్బర్‌లోని "ఓర్ బెర్తు"లను కార్గో లోడింగ్ బెర్తులుగా మార్చడానికి ఎనిమిది లక్షలు మంజూరుచేశారు.

ఇప్పటినుంచి ఇనుప ఖనిజాన్ని ఒడలకు ఎత్తడం ఔటర్ హార్బర్ నుంచి జరుగుతుంది కనుక పోర్టు ఆదాయాలు ఈ మార్పులు చేయడంవల్ల తెలుస్తున్నది.

డెట్టి బెర్తులను క్యారీ బెర్తులుగా మార్చేందుకు పోర్టుట్రస్టు రెండున్నర కోటి రూపాయల వ్యయంతో ఒక ఎత్తు కట్టు కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వశాఖకు సమర్పించినట్టు కూడా అధికార వర్గాలు తెలిపాయి. బెర్తుల మార్పిడి కార్యక్రమం రెండు దశలలో చేపడతం జరుగుతుందని కూడా ఆ వర్గాలు తెలిపాయి.

తిరుపతిలో భారీవర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, అక్టోబరు 28— తిరుపతిలో నేటి మధ్యాహ్నం మూడుగంటలపాటు కుండపోతగా వర్షంపడింది. పట్టణంలో దాదాపు అయిదు సంవత్సరాలుగా వర్షాలు లేక ప్రజలు పెట్టు ఇబ్బందులకు గురి అయ్యారు.

తిరుపతిలో దాదాపు అన్ని వీధులు జలమయమైనాయి. పెక్కు సంవత్సరాల తర్వాత పట్టణ వీధులలో నీరు ప్రవహించింది.

తిరుపతిలోను, చుట్టుప్రక్కల చెరువులు నిండిపోయాయి. ఒక చెరువుకు గండిపడి, వర్షం తగ్గిన గంట సేపటివరకు నీరు ప్రవహించింది. ఇప్పటి వరకు ఎండిపోయిన బావులలో ఈవర్షాల వల్ల తిరిగి నీరు రాగలదని బావులు ఆశిస్తున్నారు.

కర్నూలు జిల్లాలో వర్షాలకు 993 ఇళ్లు ధ్వంసం: ముగ్గురి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 28— కర్నూలు జిల్లాలో భారీవర్షాల వల్ల ఇప్పటివరకు 993 ఇళ్ళు కూలిపోయినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోసలరామ్ పేర్కొన్న ఎత్తికలు వారితో చెప్పారు.

పూర్తిగా కూలిపోయిన ఇళ్ళ యజమానులను ఒక్కొక్కరికి నూరు రూపాయలు, పాక్షికంగా కూలిపోయిన ఇళ్ళ యజమానులకు ఒక్కొక్కరికి 50 రూపాయలు ఇచ్చినట్టు కలెక్టర్ చెప్పారు.

ఆదోని తాలూకాలో ఎక్కువ ఇళ్ళు, అంటే దాదాపు 329 కూలిపోయినట్టు ఆయన చెప్పారు.

ఇళ్ళు కూలిపోవడంవల్ల ముగ్గురు మాత్రమే మరణించారని శ్రీ కోసలరామ్ తెలియజేశారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో పైరకు నష్టం

ఆళ్ళగడ్డ తాలూకాలో కొర్ర, వేరుశనగ, జొన్న వంటి పైరు భారీవర్షాలవల్ల దెబ్బతిన్నట్టు శాసనసభ్యుడు శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు

భూమి కోసుకుపోవడం సమస్యకాదు కాదు వేయవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రోడ్లు మరమ్మత్తులు తగు చర్యలను మంజూరు చేయవలసిందిగా ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

తాలూకా మద్దిలింగనహళ్ళి గ్రామంలో ఇటీవల గుడిసె కూలిన ఎపిసోడ్‌లో అయిదు సంవత్సరాల బాలుడు, ఆరు నెలల ఎనిమిది మృతిచెందినట్టు కర్నూలు కలెక్టరు శ్రీ కె. కోసలరామ్ ఇక్కడి విలేకరులకు చెప్పారు.

రాయలసీమ స్వాతంత్ర్య యోధుల మహాసభ

రాయలసీమ స్వాతంత్ర్యయోధుల మహాసభ ఈ నెల ఇక్కడ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ వి.వి. వెంకట సుబ్బయ్య అధ్యక్షత జరుగుతుందని మహాసభ కన్వీనర్ శ్రీ దోర్నాల వెంకట రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీర మాచనేని వెంకటరత్నం సభను ప్రారంభిస్తారని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

పాలేరు వరదలో ఇద్దరి మృతి

కర్నూలు, అక్టోబరు 28— పాలేరు నది మొన్న ఆకస్మికంగా పొంగిన పలితంగా ఆ వరదలలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయినట్టు అధికార వర్గాలవారు నేడు వెల్లడించారు

పీరిదిద్దు నది దాటుతుండగా, ఆకస్మికంగా వరద రావడంతో ఈ దుర్ఘటన జరిగినట్టు తెలుస్తున్నది.

విద్యుత్ చోరీ నేరానికి సంఘరా నిలుపుదల

కర్నూలు, అక్టోబరు 28—విద్యుత్ చోరీ చేసిన నేరానికిగాను ఇక్కడ వున్న తాలూకా మద్దిలింగనహళ్ళి గ్రామంలో ఇటీవల గుడిసె కూలిన ఎపిసోడ్‌లో అయిదు సంవత్సరాల బాలుడు, ఆరు నెలల ఎనిమిది మృతిచెందినట్టు కర్నూలు కలెక్టరు శ్రీ కె. కోసలరామ్ ఇక్కడి విలేకరులకు చెప్పారు.

ఖమ్మంజిల్లాలో పంచాయతీరాజ్ రజతోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, అక్టోబరు 28— సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ లాల్ శ్రీరామమూర్తి అధ్యక్షతన ఖమ్మం జిల్లా అధికారులు, అనధికారుల సమావేశం మొన్న జిల్లా ఎరిపిన్ కార్యాలయంలో జరిగింది.

సెప్టెంబర్ ఒకటవ తేదీనుంచి 19వ తేదీవరకు ఖమ్మం జిల్లాలో పంచాయతీరాజ్ రజతోత్సవ కార్యక్రమాలను ఈ సమావేశంలో అందరు చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఆర్. కె. ప్రసాద్ స్వాగతం చెబుతూ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు.

కార్యక్రమాల వివరాలు: ఈ రజతోత్సవాల సందర్భంగా బలహీనవర్గాలకు 18000 మామిడి ఎట్లాలను, 5000 నివేశన స్థలాలు ఎట్లాలను పంపిణీ చేస్తారు. ఆర్థిక సహకార పరపతి సంఘాల ద్వారా వాణిజ్య బ్యాంకులు 40 లక్షల రూపాయలు పంపిణీ చేస్తాయి.

ఇది గ్రామాలకు, పది హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడంతోపాటు 250 ఎంట్రిక్ మోటార్లను నెలకొల్పుతారు వెల్లివాక కన్వీనర్ ఎత్తకాన్ని ప్రారంభిస్తారు ఆరు వందల మంది చిన్న రైతులకు బావులను త్రవ్వుకొనడానికి మరుగాలు ఇస్తారు పిల్లలకు, స్త్రీలకు, యువజనులకు క్రీడలు రజతోత్సవాల కాలంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

నాలుగు మిల్లులకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగింది. వీటిలో ఒక వనస్పతి ఫ్యాక్టరీ, రెండు వేరుశెనగ మిల్లులు ఒక ప్రత్తి మిల్లుకూడా ఉన్నాయి ఈ నాలుగు ఫ్యాక్టరీలకు జరీ లక్ష రూపాయలు జరిమానావిధించడంజరిగింది ఈ మిల్లులు ప్రస్తుతం పనిచేయడంలేదు

పాలకొల్లు కళాశాలకు శాశ్వత భవనాలకోసం 20 లక్షలు అప్పు

—రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, అక్టోబరు 28—పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.ఎస్. రామచంద్రరావు మొన్న తమ కళాశాల అభివృద్ధిని వివరిస్తూ 891 మంది విద్యార్థినీ విద్యార్థులతో ప్రారంభమయిన ఈ కళాశాల ఈనాడు 1 270 మంది విద్యార్థినీ విద్యార్థులతో శోభిల్లుతున్నదని, ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కలిగించేందుకు ప్రభుత్వం ఇటీవల 20 లక్షల రూపాయలను శాశ్వత భవనాల నిర్మాణం కోసం ఋణంగా మంజూరు చేసింది. త్వరలోనే భవనాలనిర్మాణం జరగగలదని తెలియచేశారు.

గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారి సౌకర్యం కొరకు విద్యార్థులు నిర్వహిస్తున్న హాస్టల్ నిర్వహణలో కళాశాల సిబ్బంది శ్రీ వి. బంగారరాజు సహకరిస్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇటీవలే కళాశాల గ్రంథాలయానికి 'బుక్ బ్యాంకి' ప్రాజెక్టు కింద యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పదివేలరూపాయల విలువగల పుస్తకాలను మంజూరు చేసినట్టు ఆయన వెల్లడించారు.

డిగ్రీ తరగతులలో 1973—74 లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఇక్కడ ఉత్తీర్ణులయారని, క్రీడారంగంలో కూడా ఈ కళాశాల ఎంతో పురోగమిస్తున్నదనీ శ్రీ రామచంద్రరావు వివరించారు.

ఎంతో పురోగతి చెందుతున్న పాలకొల్లు పట్టణంలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను కూడా ప్రవేశపెట్టి ఇంకా అభివృద్ధిని చాటించవచ్చునని ఆయన సూచించారు.

"రసధుని" కార్యక్రమం

పాలకొల్లు, అక్టోబరు 28— ఇటీవల నాలుగురోజులపాటు పాలకొల్లు లయన్స్ క్లబ్బును అనుబంధమైన లయన్ లేడీస్ ఆర్కెస్ట్రా తరఫున "రసధుని" కార్యక్రమం జరిగినది. ప్రెసిడెంటు శ్రీమతి పాశిపాటుని అన్నపూర్ణ అధ్యక్షత వహించారు.

కాకినాడలోని ప్రభుత్వం కళాశాల ప్రధాన ఆంధ్రాచార్యులు శ్రీ శ్రీనివాసం ఆప్పలాచార్యులు వాల్మీకి రామాయణం సుందరకాండ గురించి నాలుగు రోజులు ఉపన్యసించారు.

లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన చివరిరోజు కార్యక్రమానికి లయన్స్ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ కె. ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించి, శ్రీ అప్పలాచార్యులను సన్మానించారు.

గౌతమి కోపరేటివ్ సూపర్ బజార్ ప్రగతి

మేనేజింగ్ డైరెక్టరు వివరణ

రాజమండ్రి, అక్టోబరు28— నిత్యావసర వస్తువులను కొనేవారికి వాటిని వారి ఇళ్ళవద్దకే పంపించే ఏర్పాటులో పాటు బొగ్గు అమ్మకాన్ని కూడా గౌతమి కోపరేటివ్ సూపర్‌బజార్ త్వరలో ప్రవేశపెట్టనున్నది. దాని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. ఎస్. తులసీతిరావు మొన్న ఈ సంగతి చెప్పారు.

1974—75లో ఈ సూపర్‌బజార్ మొత్తం 21,90,035రూపాయల విలువగల వాణిజ్యం చేసింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ఈ సూపర్‌బజార్‌లో సాధా అమ్మకం నిలిపివేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రజల సౌకర్యానికై దీని శాఖలు ఇంకా రెండింటిని పెడ్తారు. లాలాచెరువులలో త్వరలో బ్రాంచులు చేస్తామని మేనేజింగ్ డైరెక్టరు వివరించారు.

1974—75లో గౌతమి కోపరేటివ్ సూపర్‌బజార్ తనఉద్యోగులకు బోనస్ చెల్లించింది. నిత్యావసర వస్తువులను చక్రపంగా పంపిణీచేయడం ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించడం, 26 రేషనుకార్డులు తనవద్ద అట్టిపెట్టుకొన్న నేరానికి మరొక ఉద్యోగిని సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

సంగారెడ్డిలో ప్రజలకు గొప్పఅవకాశం కన్‌మేకా, ప్లైవుడ్, పర్నిచర్ గొప్ప కర్మాగారంతో అమ్మబడును. శ్రీనివాస ఇండస్ట్రీస్, కన్యకాపరమేశ్వరి గుడివద్ద, సంగారెడ్డి-3.

అమ్మకము

4 చక్రముల ట్రాక్టరు ట్రైలర్ (8—25—20) పైజు పైడ్లు గలదీ కండిషన్‌లో అమ్

'ధాన్యం నాణ్యత నిర్ణయంలో ఎఫ్. సి. ఐ. కి స్వేచ్ఛ తగదు'

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు ఆచార్య రంగా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు అక్టోబరు 28— ధాన్యం ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో రైతులను దెబ్బతీసే లెవీ పద్ధతి, ధాన్యం పనిముట్టుగా చేసే రాష్ట్రాలలో వినియోగదారులను నష్టపరిచే పిల్లర్ పద్ధతులను సమర్థించేలా రెండు ధాన్యాలుగా విభజించి ఒక భాగాన్ని ఉత్పత్తిచేసే రాష్ట్రాల వ్యాపారాభివృద్ధికి, వ్యవసాయ కార్మికుల సహాయానికి, పరిశ్రమలకు రాష్ట్రంలోని పేద ప్రజానీకానికి, ఆహారం కొనుగోలుకు ఉపయోగిస్తే బాగుంటుందని ఆచార్య రంగా అన్నారు.

ఈ విధమైన విధానం అమలుతో మధ్యంగా ఐడ్సుకాని ధాన్యం నిల్వలు, శిస్తుల చెల్లింపులు రైతులను భయభ్రాంతులను చేస్తూ వుంటే తిప్పి కరెక్టు, మంత్రులు అత్యంత్యక స్థితి శక్తిని వినియోగించిన రైతులు రెండవ పంట వేయడం కష్టమని ఆచార్య రంగా పేర్కొన్నారు.

ఈ విధంగా సన్నకారు రైతుల వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నదనే అపోహను కలిగించకుండా ప్రజా గాత్మకమైన విధానాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు విజ్ఞప్తి చేశారు.

ఫుడ్‌కార్పొరేషన్ రవాణా తదితర ఖర్చులను అధికంగా వసూలుచేస్తూ వాటిని పెంచింది దీని ఫలితంగా ఎలాంగా పెన్నిస్తా, ఎండించే రైతుల ఎలాయాన్ని వారు అనుభవిస్తున్నారని శ్రీ రంగా విమర్శించారు.

లోపంగల ధాన్యాల ధరలను నిర్ణయించే పనిని అధికారాన్ని ఫుడ్‌కార్పొరేషన్‌కు ఇచ్చిన కారణంగా లంచగొండితనం, అవినీతి రూపొందే అవకాశం కలిగినదని ఆచార్య రంగా అన్నారు.

ఈ విధమైన విధానం అమలుతో మధ్యంగా ఐడ్సుకాని ధాన్యం నిల్వలు, శిస్తుల చెల్లింపులు రైతులను భయభ్రాంతులను చేస్తూ వుంటే తిప్పి కరెక్టు, మంత్రులు అత్యంత్యక స్థితి శక్తిని వినియోగించిన రైతులు రెండవ పంట వేయడం కష్టమని ఆచార్య రంగా పేర్కొన్నారు.

ఈ విధంగా సన్నకారు రైతుల వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నదనే అపోహను కలిగించకుండా ప్రజా గాత్మకమైన విధానాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు విజ్ఞప్తి చేశారు.

తూర్పు గోదావరి జిల్లా పోలీసు క్రీడోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 28— తూర్పు గోదావరి జిల్లా వార్షిక పోలీసు క్రీడోత్సవాలలో రాజమండ్రి సబ్‌డివిజన్‌కు చెందిన కె. పి. భాషాను సివిల్ పోలీసు పోటీలలో ఛాంపియన్‌షిప్ లభించగా సాయుధ పోలీసులలో కాకినాడకు చెందిన ఎం. ఎన్. స్వామినాయుడుకు ఛాంపియన్‌షిప్ లభించింది.

టీమ్ ఛాంపియన్‌షిప్ కాకినాడ సివిల్, సాయుధ పోలీసు డివిజన్‌లకు దక్కింది.

సాయుధ రిజర్వు పోలీసులలో "డగ్ అవుట్ వార్", షూటింగ్" పోటీలలో కాకినాడ సాయుధ రిజర్వు పోలీసు జట్టుకు దక్కింది దాదాపు 60 విభాగాలలో ఈ పోటీలు జరిగాయి.

ఈ పోటీలకు పోలీసు డి ఐ జి శ్రీ నికె రెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీలను విర్వహించడంలో శ్రద్ధనైకొన్న తూర్పుగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. వెంకటరమణారెడ్డిని ఆయన ప్రశంసించారు.

పోలీసు సిబ్బంది వంశపారంపర్యత రాష్ట్ర స్థాయిలో ఒక బృహత్తర కార్యక్రమం రూపొందించినట్టు ఆయన పేర్కొన్నారు.

విజేతలకు బహుమతులను శ్రీమతి వి. వసుంధర వెంకటరమణారెడ్డి అందించారు. అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. వి. సుబ్బారెడ్డి వందనసమర్పణ చేశారు.

ఆకాశవాణి

గురువారం, అక్టోబరు 30

విజయవాడ

ఉ॥ 8-20 పేర్ సౌండ్ సాహెబ్ నాదస్వరం. మ॥ 12-05 చల్లపల్లి కృష్ణమూర్తి గాత్రం. సా॥ 7-15 తూర్పు గోదావరి జిల్లాలో కేంద్ర సమాచార వ్యాప్తిపై 'సినిమా' శిబిరాలు ప్రసంగం. వ్యవసాయ శిక్షణా వార్త కార్యక్రమం దాన్యా పరిపాలనా విభాగం విస్తరణ గోన రామారావు 9-15 ఆంధ్రలో ప్రసంగం. 10-00 సినిమా కృష్ణమూర్తి గాత్రం

హైదరాబాద్— ఎ

ఉ॥ 6-40 మా కిమ్మిర్వాళి జి కల్యాణసింగ్. 7-30 లలిత సంగీతం రత్నం. బాలమురళి—రత్నం దాసరి స్వీతి. 7-45 లాల్‌గుడి జి జయరామన్ వయోలిన్ ఎం॥ 12-05 హెచ్. ఎస్ గురురాజాచార్ గాత్రం. 1-10 చిత్ర సీమ 1-30 "శ్రీల ఆరోగ్యం—దాన్ తాహారం' విజయలక్ష్మిరెడ్డి ప్రసంగం. సా॥ 7-15 "అరటి నాగులో మెలకువలు" డి వి సత్యనారాయణరావులో ఎరిపయం 7-45 చిత్రసీమ 8-00 కోస్టల్ డిస్ట్రిక్ట్ ప్లానింగ్ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ భవనం జయప్రదలో ఎరిపయం 8-15 లలిత సంగీతం వి సుబ్బలక్ష్మి. 9-15 ఎస్ దాలవందర్ వీణ 9-30 శాస్త్రి ఎరి త్యాగయ్య" మహాకవి భట్టు నారాయణ వేణి సంహారంనుంచి ఒక దృశ్యమును కొరియో అనుకరణ సమర్పణ ఎంపస్కృత థియేటర్, హైదరాబాదు

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 బి ఉషారాణి గాత్రం 9-00 బేగం అఖ్తర్ గాత్రం మ॥2-00 సుగమ్ సంగీత్ సంధ్యాముఖ్జీ సుజాత చక్రవర్తి సుమన్ దండేకర్. సా॥ 6-10 ఎం ఎస్ ఉమాభాస్కర్ గాత్రం. 6-25 షేక్స్‌పియర్ ట్వెల్త్ నైట్" నాటకం సమర్పణ ఎం రామకృష్ణ. 7-05 మహబూబ్‌నగర్ యువజన మండలి సభ్యులు సమర్పించు కదంబ కార్యక్రమం సా॥8-35 సుగమ్‌సంగీత్: ఉషా ఉదయ్ బృందగానం, ఊనా కిపూర్, హెచ్ భరద్వాజ్.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 ఎం. ఎస్ సుబ్బులక్ష్మి గాత్రం. మ॥ 12-05 పద్మమంజరి

కడప

ఉ॥ 7-15 చెంబై వైద్యనాథ భాగవతార్ గాత్రం. 8-20 ఎ ఆర్ రోశయ్య క్లారినెట్. సా॥ 7-15 'ఎట్టు ఎరిక్రమలో కొన్ని మెలుకువలు: ఈ ఎరిక్రమలో సహాయ నిపుణుడు టి ఆర్ సంపత్‌లో ఎరిపయం. ఎట్టు ఎరిక్రమ లాభమే — చిత్తూరుజిల్లా రైతులతో ఎరిపయం. 7-45 మధురస్మృతి

మద్రాస్—బి

మ॥ 12-40 పాశ్చాత్య సంగీతం. 1-30 తెలుగు సాహిత్యంలో దీపావళి వి ఉప్ర ప్రసంగం రాగులలో పిండి వంటలు లలితభాస్కర్ ప్రసంగం సా॥ 8-25 బేగం అఖ్తర్ గజ్లేం. 9-30 పాశ్చాత్య సంగీతం

జూనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

నవంబరు 27 వ తేదీనుంచి విజయవాడలో ప్రారంభం

కలకత్తా, అక్టోబరు 28— జూనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు (బాల బాలికలు) విజయవాడలో 27వ తేదీనుంచి 30వ తేదీవరకు జరుగుతాయి.

ఈ విషయాన్ని వాలీబాల్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ హరిప్రసాద్ చక్రవర్తి నిన్న ఇక్కడ ప్రకటించారు. 18 ఎండ్ పర్సనల్‌లో బాలు, బాలికలు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన తెలియచేశారు.

నేషనల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు తమిళనాడులోని తిరుచిరాపల్లిలో డిసెంబరు 25 నుంచి వచ్చే సంవత్సరం జనవరి ఒకటవ తేదీ వరకు జరుగుతాయని కూడా ఆయన చెప్పారు.

కర్నాటకపై తమిళనాడు విజయం

హైదరాబాద్, అక్టోబరు 28—దక్షిణ మండల అంతర్రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో తమిళనాడు జట్టు కర్ణాటక జట్టును 3—2 స్కోరుతో ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది. ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టుతో ఆడవలసి వుంది.

విదర్భ క్రికెట్ జట్టుకు ఇమ్రాన్ ఆలీ నాయకత్వం

నాగపూరు, అక్టోబరు 28— సెంట్రల్ జోన్ రంజీట్రోఫీ క్రికెట్ పోటీలలో విదర్భ జట్టుకు ఇమ్రాన్ ఆలీ నాయకత్వం వహిస్తాడు.

టేబుల్ టెన్నిస్

లక్నో, అక్టోబరు 28— శ్రీలంక సింగిల్స్‌లో సెంథిల్ కుమార్, పురుషుల సింగిల్స్‌లో విలాస్‌మీనన్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆయిదు కలిసి ఆరవ ఆఫ్ భారత ఇన్‌స్టిట్యూట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయం సాధించారు. ఆ పోటీలు నిన్న ఇక్కడ ముగిశాయి.

సంతోష్‌ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

కొచ్చిన్, అక్టోబరు 28—కోడికోడ్‌లో డిసెంబరు ఒకటవ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే సంతోష్‌ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు గ్రూప ఒక వారం రోజులలో బొంబాయిలో వెయడం జరుగుతుందని కేరళ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి ఓ అబ్దుల్లా నిన్న ఇక్కడ చెప్పారు.

అక్టోబర్ 31 ఉదయం ఆటతో విడుదల



బాబాల బండారాలు, అమ్మల మహాత్తుల మర్మాలు బట బయలుచేసే

గొప్ప మ్యాజిక్, హిప్నటిజం ప్రదర్శన

డాక్టర్ ఎ. టి. కోహూర్ ప్రసంగం

5—11—75 బుధవారం సా॥ గం. 6-00కు

తెనాలి వి యస్ ఆర్ కాలేజి ఆడిటోరియంలో

టిక్కెట్లు రు 5. 3 2.

వివరాలకు సరళా పబ్లికేషన్స్—బోస్ రోడ్

కన్వీనర్, చైతన్య వేదిక

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి

విజయవంతముగా ప్రదర్శించబడుతున్న చిత్రం



రైలు ప్రయాణంలో

బాణాసంచా, పెట్రోల్, కిరోసిన్, పిలిమ్సు, గ్యాస్ సిలిండర్లు యాసిడ్ బాటిలు ప్రయాణీకుల కోచీలలో తీసుకొనిపోవడం, స్టౌలు, కుంపట్లు వెలిగించడం. కాలుతోన్న సిగరెట్ పీకలు పారవేయడం—

ప్రమాదాలను, మృత్యువును ఆహ్వానించడమే !



రైల్వేల చట్టంలోని సెక్షను 5(బి) నందుగల భారత ప్రేలుడు పదార్థాల చట్టం సందలి 59 & 107 సెక్షనులనుసరించి వీటిని ప్రయాణీకుల కోచీలలో చేరవేయడం నిషిద్ధం. పై చట్టాలను అతిక్రమించకండి !

మీ భద్రతేకాక ఇతరుల భద్రతను కూడ కాపాడండి !

వినతి

నడా మీసేవలో ఆగ్నేయ రైల్వే

కుష్ఠువ్యాధి

కుదుర్చుటకు సాధ్యమైనది.

బిషప్ కె. విజయరత్నం

ప్రకాశం నగర్ రాజమండ్రి.

కావలెను

ఉత్తుకైన అనుభవముకల యువతీయువకులు కావలెను. రిజిస్ట్రేషన్‌కు, ఫీల్డుఇన్‌స్పెక్టర్లుగా మూఎల్‌పి జిల్లాలో ప్రాంతి అసిస్టెంట్ మేనేజర్లుగా, క్లర్క్-కమ్-క్యాషియర్లుగా మంచిజీతము కమిషన్ ఎద్దతిపై పనిచేయుటకు కావలెను. వెంటనే గం॥ 12-00 నుండి 3 00ల మధ్య స్వయంగా కలవండి లేదా ధరఖాస్తు పంపండి

"కృష్ణవేణి ఫైనాన్షియర్స్ (ప్రై) లిమిటెడ్",

రిజిస్టర్డ్ నెం 1937

Incorporated under Companies Act 1956

27-20-31, మ్యూజియం రోడ్ విజయవాడ—520002.

హైకో ఫ్యాబ్రిక్స్

దీపావళి పండుగ ప్రత్యేక విక్రయాలు ది. 3-11-1975 వరకు మాత్రమే

10% రూపాయి ఒక్కంటికి 10 పైసల ప్రత్యేక రిబేటు

మా అన్ని విక్రయశాలలలో అవ్వబడుచున్నది

ఈ సదవకాశమును వినియోగించుకొనుటకు మీకు సమీపములోగల "హైకో ఫ్యాబ్రిక్స్" విక్రయశాలలకు విచ్చేయ గోరుచున్నాము.

బి. శ్రీరాములు బి ఎస్‌సి ఎల్ ఎల్ బి. (చెర్మన్)

కానరనేని లక్ష్మీనారాయణ

గారు 69 వ పిట్టి ది 24-10-75 రాత్రి 10-30 నిమిషములకు స్వర్గస్థులైరి

పెదకర్మ 5-11-75 తేది బుధవారము గుడివాడలో స్వగృహమందు జరుగును ఇట్లు,

కుమారులు, జనార్దనరావు సత్యనారాయణ, నాగవాతరావు

తమ్ములు సుబ్రహ్మణ్యం, సుబ్బారావు ఉప్పలపాటి బుల్లెమ్మ, లింగంనేని లక్ష్మీశ్వరమ్మ, ఉప్పలపాటి సరోజిని గుళ్ళపల్లి భారతలక్ష్మి తుమ్మల అరుంధతి

రీజినల్ ఆఫీసు:

మెయిల్ బిల్డింగ్, 201, మౌంట్ రోడ్, మద్రాసు-600 002

ఫోను. 810221 గ్రామ్స్ AMCOBAT



Printed and Published by K L N Prasad at Andhra Printers Ltd., Vijayawada-10 Editor Narla Venkateswara Rao Resident Editor , Nandury Ramamohana Rao